RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 301 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 16, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయాల్సిందే

**బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ ప్రభుత్వానికి హెచ్చరిక**

హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు): టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 48 గంటల్లో రద్దు చేయకపోతే హైదరాబాద్ నడిబొడ్డున ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో మంది పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్థులు అమ్ముకొని వాళ్ల పిల్లల్ని చదివిస్తుంటే టీఎస్పీఎస్సీ వ్యవహరించిన తీరు చాలా బాధకరమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తాను కూడా టీచర్స్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ గా పని చేశానని వెల్లడించారు. చైర్మన్‌కు తప్ప మరెవరికి తెలియని పాస్వర్డ్ ఆఫీసులో పనిచేసే ఉద్యోగుల వద్దకు ఎలా వెళ్ళిందో తెలంగాణ సమాజానికి చెప్పాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. కారుణ్య నియామాకాల్లో అపాయింట్ అయిన

మిగతా... 2లో





## మోడీ, ఈడీ, బోడీకి ఎవరికీ భయపడేది లేదు

- తెలంగాణకు పట్టిన శని, దరిద్రం బీజేపీ
- నాటకాల్లో ఆరితేరిన నటుడు మోడీ
- మోడీని పంపితే మరో ఆస్కార్ వచ్చేది
- వచ్చే ఎన్నికల్లోనే బిజెపితో తేల్చుకుంటాం
- 2023 ఎన్నికల్లో ఎవరేంటో ప్రజలే తేలుస్తారు
- జుక్కల్ ఎమ్మెల్యేగా షిండే భారీ మెజార్టీతో గెలిపించాలి
- జుక్కల్ సభలో బిజెపి, కాంగ్రెస్‌లను ఏకి పారేసిన కెటిఆర్

కామారెడ్డి,మార్చి15(ప్రజామంటలు): తెలంగాణకు పట్టిన శని, దరిద్రం బీజేపీ అని బీజేపీ, ప్రధానమంత్రి మోడీ టార్గెట్‌గా మరోసారి మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మోడీ, ఈడీ, బోడీకి ఎవరికీ భయపడేది లేదన్నారు. ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ సవాల్ విసిరారు. తాము ప్రజాకోర్టులోనే తేల్చుకుం టామని స్పష్టం చేశారు. ఎవరు తప్పు చేశారో 2023లో ప్రజలే తీర్పు చెబుతారని సవాల్ విసిరారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇటీవల ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చింది. అయితే మన దేశంలో మోడీ అనే మహానటుడున్నారు. ఆయన్ను పంపితే మనకు మరో ఆస్కార్ వచ్చేది. మోడీలో అద్భుతమైన మహానటుడు

### మంజీర ఎత్తిపోతలకు శంకుస్థాపన

- అన్నాసాగర్-పిట్లం బ్రిడ్జికి ప్రారంభం
- కామారెడ్డి జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యటన

కామారెడ్డి,మార్చి15(ప్రజామంటలు): జుక్కల్ నియోజకవర్గంలో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి పర్యటించారు. నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, బిచ్కుంద మండలాల్లోని 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించే మంజీరా (నాగమడుగు) ఎత్తిపోతల పథకం పనులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం అన్నాసాగర్ - పిట్లం మధ్య మంజీరా నది పై నిర్మించిన హైలెవెల్ వంతెనను ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ,

మిగతా... 2లో



## పార్లమెంట్‌లో కొనసాగిన అదానీ ఆందోళన

- వరుసగా మూడోరోజూ పార్లమెంట్ వాయిదా
- ఈడి కార్యాలయం వరకు విపక్ష ఎంపిల ర్యాలీ
- ఎంపిల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- 144 సెక్షన్ అమల్లో ఉందని వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి15(ప్రజామంటలు): అదానీ అంశం మరోసారి పార్లమెంట్‌ను కుదేపేసింది. రెండో విడత సమావేశాలు మొదలైనప్పటి నుంచి రాజకీయాలు మరింత వేడెక్కాయి. అదానీ అంశంపై చర్చ జరపాల్సిం దేనంటూ ప్రతిపక్ష పార్టీలు పట్టుపడుతున్నాయి. దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం పెద్దగా పట్టించుకోడం లేదు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని మండిపడుతున్నారు విపక్ష నేతలు ఆందోళన బాట పట్టారు.

మిగతా... 2లో






### అదానీ,అంబానీలకుల దోచిపెడుతున్న మోడీ

- ఆరోపణలు వచ్చిన పట్టించుకోని ప్రధాని
- మీడియాతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

నిజామాబాద్,మార్చి15(ప్రజామంటలు): ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా ఈ దేశాన్ని అదానీ, అంబానీలకు దోచి పెడ్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై రేవంత్ తీవ్రంగా మండిపడ్డారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియాతో మాట్లాడిన ఆయన.. హిడెన్ బర్గ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అదానీకి సపోర్ట్‌గా నిలబడుతుందని, అందుకే ఇన్నీ ఆరోపణలు వచ్చినా అదానీ సంస్థలపై విచారణ జరిపించడం లేదని మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్రం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. అదానీ షేర్ విలువలు పెంచుతూ పెట్టుబడులు పెట్టించారు. తర్వాత అదానీ ఇచ్చిన ము?డపులను విదేశాలకు తరలిచారని అన్నారు. రాఫెల్ కాంట్రాక్టులు, పోర్టులన్నీ అదానీ, అంబానీ సంస్థలకే కట్టుబెడుతున్నారని విమర్శించారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, విపక్షాలు డిమాండ్ చేస్తున్నా జేపీసీ ఎందుకు ఏర్పాటు

మిగతా... 2లో

### టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌లో సిట్ దర్యాప్తు

- అధికారులను ప్రశ్నించిన సిట్ అధికారి శ్రీనివాస్
- పేపర్ లీకేజీ వ్యవహారంలో కూపీ లాగే యత్నం

హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌లో సిట్ దర్యాప్తు ముమ్మరంచేసింది. సర్వీస్ కమిషన్ ఉన్నతాధికారు లతో సిట్ అధికారి ఏఆర్ శ్రీనివాస్ భేటీ అయ్యారు. పలు అంవాలపై ఆయన ఆరా తీసారు. పరీక్షల నిర్వహణ, సీక్రెసీతో పాటు ప్రింటింగ్ వ్యవహారాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. కాన్ఫిడెన్షియల్ రూమ్‌ను సిట్ అధికారి ఏఆర్ శ్రీనివాస్ పరిశీలించారు. కాన్ఫిడెన్షియల్ రూమ్ నుంచి పేపర్ బయటికి వెళ్లినట్లు గుర్తించారు.




కాన్ఫిడెన్షియల్ రూమ్ ఇన్‌చార్జ్ శంకర్‌లక్ష్మిని పోలీసులు ప్రశ్నించారు. శంకర్‌లక్ష్మి దగ్గర ఉన్న పాస్‌వర్డ్, ఐడీలను ప్రవీణ్ చోరీ చేసినట్లు పోలీసులు చెప్పారు. నిందితుడు ప్రవీణ్ ఏఈ పేపర్స్‌ను పెన్‌డ్రైవ్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారం మరిన్ని కొత్త మలుపులు తిరుగుతోంది. అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష ప్రశ్నపత్రాన్ని లీక్ చేసిన

మిగతా... 2లో

## ఈడీ విచారణకు హాజరవుతున్నా..

- మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాటం ఆగదు
- కొన్ని రాజకీయ పార్టీలు అడ్డుపడే ప్రయత్నాలు
- పార్లమెంట్‌లో బిల్లు కోసం ఒత్తిడి చేస్తాం
- మీడియాతో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి15(ప్రజామంటలు): మరోమారు గురువారం ఈడీ విచారణకు హాజరవుతున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈడీ ఎదుట హాజరయ్యే ముందు మీడియాతో మాట్లాడుతానని కవిత చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాటం ఆగదని, మహిళలకు తమ పార్టీతో సహా ఎవరూ ఎక్కువ అవకాశాలు ఇవ్వడం లేదని కవిత అన్నారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయని, అందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం డిమాండ్ చేస్తున్నామని కవిత పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బిల్లు కోసం ఒత్తిడి చేస్తామని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కీలకపాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత శనివారం ఇడి విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. అయితే.. ఈడీ విచారణ అనంతరం కవిత ఢిల్లీ నుంచి రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. అయితే విచారణ ఇంతటితో ముగియలేదని, 16న మరోసారి హాజరు కావాలని ఈడీ అధికారులు కవితకు సూచించారు. మరోసారి హాజరు కావాల్సి ఉండడంతో ఇంకా కొంత ఆందోళనతో ఉంది. విచారణ నుంచి బయటికి వచ్చిన కవిత ఉత్సాహంగానే కనిపించారు. కార్యాలయం లోపలికి వెళ్లేటప్పుడు చేసినట్లుగానే.. బయటికి వచ్చినప్పుడు కూడా కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బీఆర్ఎస్, భారత్ జాగృతి కార్యకర్తల నిరసనల నడుమ హాజరైన కవితను ఈడీ అధికారులు దాదాపు తొమ్మిది



గంటలపాటు ప్రశ్నించారు. రాత్రి 8 గంటల వరకు విచారించిన ఈడీ అధికారులు.. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. ఇప్పటికే.. కవిత వాడుతున్న పర్సనల్ ఫోన్‌ను ఇంటి నుంచి తెప్పించి మరీ ఈడీ సీజ్ చేసింది. లిక్కర్ స్కామ్‌లో కవిత ప్రమేయానికి సంబంధించిన.. కీలక సాక్ష్యాలను ముందుంచి ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గతంలో కవిత వాడిన ఫోన్లలోని సమాచారాన్ని ఈడీ ముందుంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ సమయంలో 2 సెల్‌ఫోన్లు, 10 సిమ్‌కార్డులు మార్చినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్ర, నిందితులతో ఉన్న సంబంధాలు, ఇండో స్పిరిట్స్‌లో వాటాలు,

మిగతా... 2లో

## కాంగ్రెస్ రాజ్ భవన్ ముట్టడి

- మోడీ తీరుపై మండిపడ్డ భట్టి
- కార్పోరేట్లకు దేశ సంపద ధారాదత్తం
- మోడీని నమ్ముకుంటే అధోగతి తప్పదు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శలు

హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు): ఏఐసిసి ఇచ్ఇన పిలుపు మేరకు కాంగ్రెస్ చేపట్టిన రాజ్ భవన్ ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, చిన్నారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, నాయకులు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సంగిశెట్టి జగదీష్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ఛైర్మన్లు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.. దేశంలో ప్రధాని మోడీ ఆదానికి దేశ సంపద దోచి పెట్టి అక్రమాలకు పాల్పడిన అంశాలపై, ఆధాని షేర్ల పతనం, అంశాలపై పార్లమెంటరీ కమిటీ వేయాలని, క్రోని కేపటలిజం కు వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆద్వర్యంలో చలో రాజభవన్ కార్యక్రమం చేపట్టింది. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వరంగ సంస్థలు, వ్యవస్థలను ఏర్పాటు చేసి నవభారత




నిర్మాణం చేసిందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క అన్నారు. అయితే మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో సృష్టించిన ప్రభుత్వ సంపదను క్రోని క్యాపిటలిస్టులకు దోచిపెడుతున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వ

మిగతా... 2లో

### ప్రజానాడి




## అర్ధరాత్రి ఆగని మొరం దందా

### పట్టించుకోని సంబంధిత అధికారులు

ఎల్కతుర్తి మార్చి 15 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మొరం దందా విచ్చలవిడిగా సాగుతున్నప్పటికీ పట్టించుకోని అధికారులు. ఇప్పటి వరకే మూడు, నాలుగు సార్లు కంప్లైంట్ చేసిన పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్న



అధికారులు. మధ్య రాత్రి ఫోన్ చేసి చెప్పినా పట్టించుకోని అధికారులు. ఇప్పటికైనా పక్క జిల్లా నుండి ఈ దందా నడుస్తున్న యజమాని నుండి మామూలు దందా నడుస్తున్నదని చూస్తున్న ప్రజలు వాపోతున్నారు. వాల్టా చట్టం ఉన్నప్పటికీ ఎమ్మార్వో గాని, అధికారులు కానీ మొరం దందా నడిపిస్తున్న యజమానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మొదలైన ఇంటర్ పరీక్షలు

- పరీక్షా కేంద్రాలకు గంట ముందు చేరిక
- నిముషం ఆలస్యం నిబంధన ఖచ్చితంగా అమలు
- గూగుల్‌ను నమ్మి పరీక్షను కోల్పోయిన ఖమ్మం విద్యార్థి

హైదరాబాద్/విజయవాడ,మార్చి15(ప్రజామంటలు): తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు మొదలైన పరీక్ష మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం అవుతాయి. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. ఇంటర్మీడియట్ పరీక్షలను ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. తెలంగాణలో మొత్తం 9,47,699 మంది పరీక్షలు రాస్తున్నారు. వీరిలో 4,82,677 మంది ఫస్టియర్, 4,65,022 మంది సెకెండీయర్ విద్యార్థులు ఉన్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 75 లయింగ్ స్వ్కాడ్స్ పని

మిగతా... 2లో



## మంజీర ఎత్తిపోతలకు శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి..**
పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా నిజాం సాగర్ (బ్రిడ్జి) స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. నిజాంసాగర్- పిట్లంరహదారిలో మంజీరనదిపై నూతనంగా రూ. 25 కోట్లతో బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ బ్రిడ్జి ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి ప్రారంభంతో తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల మధ్య రాకపోకలు సాఫీగా సాగనున్నాయి. కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్కు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శోభరాజు, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఆర్మూర్ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ రాజేశ్వర్తో పాటు పలువురు స్వాగతం పలికారు.

### అదానీ,అంబానీలకుల
## దోచిపెడుతున్న మోడీ

**మొదటి పేజీ తరువాయి..**
చేయడం లేదో కేంద్రం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఆరో పణలు వస్తే జేపీసీలు వేశామని గుర్తుచేశారు. అదానీ, ప్రధాని వేరు కాదు.. ఇద్దరూ ఒక్కటేనని రేవంత్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో యూనివర్సిటీలకు, ప్రాజెక్టులకు చేసిందేమీలేదని రేవంత్ విమర్శించారు. వాళ్ళు చేసిందల్లా 3000 బెల్టు షాపులు, 30,000 వైన్ షాపులేనని ఎద్దేవా చేశారు. పేపర్ లీక్ లకు పాల్పడుతూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.

### టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో
## సిట్ దర్యాప్తు

**మొదటి పేజీ తరువాయి..**
టీఎస్పీఎస్సీ ఉద్యోగి పులిదిండి ప్రవీణ్కుమార్ గ్రూప్-1 పరీక్ష రాయడం, ఇందులో అతనికి 103 మార్కులు రావడంతో ఈ పరీక్ష పేపర్ కూడా లీకైందా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ప్రవీణ్ ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని పరీక్ష రాశాడు. ఈ పరీక్షలో మొత్తం 150 మార్కులకుగానూ ప్రవీణ్కు 103 మార్కులు వచ్చాయి. అతని బుక్లెట్ కోడ్ ఆధారంగా పోలీసులు కీ పేపర్ను పరిశీలించగా ఈ విషయం వెల్లడైనట్లు తేలింది. ఇన్ని మార్కులు వచ్చినా మెయిన్స్కు అతడు డిస్క్వాలిఫై అయ్యాడు. ప్రాథమిక సమాచారం నింపే క్రమంలో బబ్లింగ్ సరిగా చేయకపోవడంతో అతని ఓఎంఆర్ షీట్ డిస్క్వాలిఫై అయినట్లు తేలింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నలు, సమాధానాలు తదితర సమాచారం ప్రవీణ్ మొబైల్ ఫోన్లో దొరికినట్లు తెలిసింది. గ్రూప్-1 ప్రిలిమినరీ పేపర్ లీకైందన్న అనుమానాలకు ఇదే కారణమవుతోంది. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో అరెస్టయిన ప్రధాన నిందితుడు ప్రవీణ్ పోలీసుల విచారణలో నోరు విప్పలేదని తెలిసింది. అయితే రాజశేఖర్రెడ్డి అలియాస్ రాజు మాత్రం పోలీసులకు పూర్తిగా సహకరించి నట్లు సమాచారం. ప్రవీణ్ సూచన మేరకు అతడు ఇచ్చిన యూజర్ ఐడీ, పాస్వర్డ్ ఆధారంగా ప్రశ్నపత్రాలను డౌన్లోడ్ చేసి పెన్డ్రైవ్లో కాపీ చేసి ఇచ్చానని రాజు వెల్లడించినట్లు తెలిసింది. ప్రవీణ్ సహకరించక పోవడంతో అతని మొబైల్ ఫోన్, కాల్డేటా, వాట్సాప్ చాటింగ్లు ఇతర కాంటాక్టులపై దృష్టి సారించారు. ప్రవీణ్ మొబైల్లో మహిళల నగ్న చిత్రాలు ఉన్నట్లు గుర్తించారు. 2017 నుంచి టీఎస్పీఎస్సీ లో పనిచేస్తున్న ప్రవీణ్ మొదట వెరిఫికేషన్ సెక్షన్లో పనిచేసేవాడు. నాలుగేళ్లపాటు అక్కడే పనిచేయడం తో వెరిఫికేషన్, ఇతర సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం వచ్చే మహిళల ఫోన్ నంబర్లను ప్రవీణ్ తీసుకునేవాడు. వారితో కాంటాక్టులో ఉండేవాడు. వాట్సాప్ చాటింగ్లు చేస్తూ సాన్నిహిత్యం పెంచుకునే వాడు. ఈ మేరకు అతని మొబైల్లో చాటింగ్లతో పాటు కొందరు మహిళల నగ్న చిత్రాలు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రేణుకతో అయిన పరిచయం తోనే ఏఈ పరీక్షా పత్రాన్ని లీక్ చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు గుర్తించారు. 9 మంది నిందితుల రిమాండ్ రిపోర్టులో పోలీసులు పలు కీలక అంశాలను పేర్కొన్నారు. ఈ నెల 5న జరిగిన ఏఈ పరీక్ష పశ్న పత్రాలు లీకైనట్లు ఆధారాలు లభించాయని, మొత్తం 24 పేజీల ప్రశ్నపత్రాల నకళ్లు లభ్యమయ్యాయని తెలిపారు. వీటితోపాటు ఈ నెల 12న నిర్వహించాలనుకున్న టౌన్ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్పరీక్షకు సంబంధించి 25 పేజీల ప్రశ్నపత్రాలు కూడా లభించినట్లు వెల్లడించారు. ఏ2 రాజశేఖర్రెడ్డి వెల్లడించిన సమాచారం ప్రకారం.. కాన్ఫిడెన్షియల్ సెక్షన్లో పనిచేస్తున్న సెక్షన్ ఆఫీసర్ శంకర్లక్ష్మి సిస్టమ్ రిపేర్కు వచ్చింది. దానిని మరమ్మతు చేసేందుకు రాజశేఖర్రెడ్డి వెళ్లాడు. అప్పటికే ఆమె నోట్బుక్ నుంచి యూజర్ ఐడీ, పాస్వర్డ్ తస్కరించిన ప్రవీణ్ అక్కడికి చేరుకున్నాడు. శంకర్లక్ష్మి పని నిమిత్తం టీఎస్పీఎస్సీ కార్యదర్శి రూమ్కు వెళ్లింది. ఇదే అదనుగా భావించిన ప్రవీణ్.. ఆమె సిస్టమ్ నుంచి రాజశేఖర్రెడ్డి సహకారంతో ఏఈ ప్రశ్నపత్రాలతోపాటు టౌన్ఎ÷-లానింగ్ ఓవర్సీర్ ప్రశ్నపత్రాలను పెన్డ్రైవ్లో కాపీ చేయించి తీసుకున్నాడు. వాటిని ప్రింట్ తీసుకున్న ప్రవీణ్.. ఈ నెల 2న రేణుకకు వాటిని అందజేశాడు. ఆమె 5 లక్షలిచ్చి ప్రశ్నపత్రాలను తీసుకొని వెళ్లింది. భర్త ఢాక్యాతో కలిసి.. మేడ్చల్ పోలీస్స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న శ్రీనివాస్ను సంప్రదించి పేపర్ అమ్మాలని చూశారు. అతను తన స్నేహితులు నీలేశ్, గోపాల్లకు సమాచారం ఇచ్చి వాటిని కొనుగోలు చేయించాడు. 14లక్షలకు బేరం కుదుర్చుకున్న నిందితులు 4 లక్షలు అడ్వాన్స్గా చెల్లించారు. ప్రవీణ్ మొబైల్, ల్యాప్ట్యాప్ను పోలీసులు ఎఫ్ఎస్ఎల్కు పంపారు. ఆ రిపోర్టు వస్తే అనేక అంశాలపై స్పష్టత వస్తుందని తెలిపారు.

### టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష
## రద్దు చేయాల్సిందే

**మొదటి పేజీ తరువాయి..**
ప్రవీణ్ అనే వ్యక్తి.. తన ప్రియురాలి కోసం కాన్ఫిడెన్సియల్ మెటీరియల్ తీసుకున్నారంటే శోచనీయమని అన్నారు. సివిల్స్ ఎగ్జామ్స్ కోసం రాత్రింబవళ్లు చదివినా ప్రిలిమినరీ ఎగ్జామ్ సాధించడం కష్టం. కానీ, ప్రవీణ్ మాత్రం గ్రూప్ 1 పరీక్షల్లో 150 మార్కులకు 103 మార్కులు ఎలా సాధించాడో చాలా ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రికి నిరుద్యోగుల జీవితాలమీద శ్రద్ధ లేదని, టీఎస్పీఎస్సీ.. నిరుద్యోగులను హీనంగా చూస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ విమర్శించారు. చైర్మన్ గా జనార్ధన్ రెడ్డి హయాంలో జరిగిన పరీక్షలన్ని రద్దు చేయాలని, జనార్ధన్ రెడ్డిని చైర్మన్ పదవి నుండి తొలగించి సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు
## ఎబివిపి ఆందోళన
### పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత

**హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు):** టీఎస్ పీఎస్సీ కార్యాలయం దగ్గర ఉద్రిక్తత యరోమారు నెలకొంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ ఘటనకు నిరసనగా ఏబీవీపీ కమిషన్ ముట్టడికి ప్రయత్నించింది. దీంతో వచ్చిన వారిని వచ్చినట్లుగా పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో పోలీసులకు, ఏబీవీపీకి కార్యకర్తలకు మధ్య కాసేపు తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసులతో ఏబీవీపీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు.అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలో టీఎస్ పీఎస్ సీ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ టీఎస్ పీఎస్ సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. పేపర్ లీక్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ కేసులో ఇప్పటికే 9 మంది నిందితులకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏఈ పరీక్షను రద్దుచేయాలా వద్దా అనేదానిపై టీఎస్ పీఎస్సీ కాసేపట్లో నిర్ణయం తీసుకోనుంది.

# మోడీ, ఈడీ, బోడీకి ఎవరికీ భయపడేది లేదు

మొదటి పేజీ తరువాయి..
ఉన్నారు. 2014లో ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. దేశం మొత్తం సంపద దోచి వాళ్ల దోస్తుల ఖాతాలో వేస్తున్నారు. వారి దగ్గర చందా తీసుకోని ప్రతిపక్ష పార్టీల మీద పడుతున్నారు. పార్టీలను చీల్చి దేశాన్ని ఆగం చేయాలని చూస్తున్నారు. ఆయనను మహానటుడు అని ఉట్టిగానే అనలేదు. ఇక ఆదాయం డబుల్ చేస్తానన్నారు. కానీ రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. నల్లధనం తెస్తానని చెప్పారు. ఇదే అడిగితే తెల్ల మోహం వేస్తున్నారని మోడీపై కేటీఆర్ సెటైర్లు వేశారు. సభలో కాంగ్రెస్పై కూడా కేటీఆర్ ధ్వజమెత్తారు. '50 ఏళ్లు అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేయలేదు. మళ్లీ ఇప్పుడు పాదయాత్రలు చేసి ఒక్క ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నారు. నిన్న మొన్నటి దాకా మనల్ని చావగొట్టింది కాంగ్రెసోళ్లే కది అని గుర్తు చేశారు. అసలు వారికి ఎందుకు ఇవ్వాలి ఛాన్స్లు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలకు మోసపోవద్దని జుక్కల్ నియోజక వర్గ ప్రజలకు సూచించారు. తెలంగాణకు పట్టిన శని బీజేపీ.. మోడీకి, ఈడీకి, బోడికి భయపడేది లేదు.. భయపడేది దొంగలు. ప్రజల వద్దకు వెళ్లి ప్రజా కోర్టులో తేల్చుకుందాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఎవరు నీతిమంతులో, ఎవరు అవినీతిపరులో.. ఎవరేం తప్పు చేశారో, ఒప్పు చేశారో.. 2023లో ప్రజలే తీర్పు ఇస్తారు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వస్తారు. వారికి కర్రుకాల్చి వాత పెట్టాలి. కేసీఆర్ను మూడోసారి సీఎంగా ఎన్నుకోవాలి. కేసీఆర్ను కాపాడుకొని ఈ దేశానికి స్పష్టమైన సందేశం ఇద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. నాటకాలు ఆడుతున్నందుకే మోడీని మహా నటుడు అని అన్నాను. రైతుల ఆదాయం డబుల్ చేస్తాను అన్నాడు. కానీ రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని అన్నాడు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. నల్లధనం తెస్తానని చెప్పిండు. దాన్ని గురించి అడిగితే తెల్ల ముఖ మేస్తున్నాడు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. 5 ఏండ్లు కాంగ్రెస్కు అధి కారం ఇస్తే ఒక్క మంచి పని కూడా చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. పాదయాత్రలు చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడుగుతు న్నాడు. 10 ఛాన్స్లు ఇచ్చారు. 50 ఏండ్లు అవకాశం ఇచ్చినప్పుడు కరెంట్, నీళ్లు, విద్య ఇవ్వనోడు.. ఇవాళ వచ్చి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడుగు తున్నాడు.నిన్న మొన్నటి దాకా మనల్ని చావగొట్టింది కాంగ్రెసోళ్లే. ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టలేదు. పెన్షన్లు ఇవ్వడం చేతకాలేదు. అసలు కాంగ్రెస్కు ఎందుకు ఇవ్వాలి ఛాన్స్లు. కాంగ్రెసోళ్లను పట్టించుకోవద్దు. అద్భుతమైన ఎమ్మెల్యే హన్మంత్ షిండేను 72 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలి. అవకాశం, అధికారం ఉన్నప్పుడు ఏం చేయలేనోడు.. ఇవాళ వచ్చి డైలాగులు కొడితే పడిపోదామా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలకు మోసపోవద్దు అని కేటీఆర్ జుక్కల్ నియోజక వర్గ ప్రజలకు సూచించారు. ఇకపోతే జుక్కల్ నియోజకవర్గంలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్ర కర్ణాటకలో అమలవుతున్నాయా..? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ వంటి పథకాలు అమలవుతున్నాయా..? అనే విషయాన్ని నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని కేటీఆర్ సూచించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి కర్ణాటక, మహారాష్ట్ర లో కనిపిస్తుందా..? అని అడిగారు. బీఆర్ఎస్ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఓ చిరునవ్వుతో ఉండే నేత. నేను ఒకనాడు సాగునీటి శాఖలో ఇంజినీర్గా పని చేశాను. ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసిన సమయం లో రైతుల కష్టాలు చూస్తే కళ్లల్లో నీల్లు వచ్చేదని షిండే నాకు చెప్పారు. కానీ ఇవాళ ఈ ప్రాంతంలో నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్కు శంకుస్థాపన చేయడం ద్వారా షిండే కళ్లల్లో ఆనందం చూశాను. ఈ ప్రాజెక్టు ద్వారా 40 వేల ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయి. రైతుల దశాబ్దాల కల నెరవేరబోతుంది అని కేటీఆర్ తెలిపారు. వీళ్ల పోరాటం ఫలించింది. ఎండిన నిజాం సాగర్.. సీఎం కేసీఆర్ పట్టుదలతో మళ్లీ జీవం పోసుకుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. రెండు పంటలకు నీళ్లు ఇచ్చే స్థాయికి చేరుకున్నాం. దీంతో ఈ ప్రాంత రైతన్నల చిరకాల వాంఛ నెరవేరబోతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కరెంట్ కోసం గోస పడేవాళ్లం. ఇప్పుడు కరెంట్ పోతే వార్త అవుతుంది. ఎన్నో మార్పులు వచ్చాయి. తాగునీటి కోసం ఒకప్పుడు బిందెలు పట్టుకుని ఆడబిడ్డలు ధర్నాలు చేసేవారు. కానీ కేసీఆర్ సీఎం అయ్యాక.. మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తున్నాం అని కేటీఆర్ చెప్పారు. గిరిజన తండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. తండాల్లో రోడ్లను అభివృద్ధి చేస్తాం. గిరిజనులకు సర్పంచ్లుగా అవకాశం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుంది. బిచ్కుంద, పిట్లంను మున్సిపాలిటీలుగా మారుస్తాం. మిగతా మున్సిపాలిటీల కంటే ఈ రెండింటిని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని కేటీఆర్ ప్రకటించారు. హైదరాబాద్కు వచ్చినప్పుడల్లా.. ఈ నియోజకవర్గ అభివృద్ధి గురించే షిండే మాట్లాడుతారని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులు. మంచి నాయకుడు దొరికినప్పుడు గట్టిగా 10 కాలాల పాటు కాపాడుకోవాలి. గత ఎన్నికల్లో 36 వేల ఓట్ల మెజార్టీతో గెలిచాను అని చెప్పిండు.. ఈ సారి నాగమడుగు ప్రాజెక్టు తెచ్చినందుకు 72 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించే బాధ్యత మీపై ఉన్నది. ప్రజల పట్ల చిత్తశుద్ధితో పని చేసేవారు కొందరే ఉంటారు. అందులో ఒకరు హన్మంత్ షిండే. అలాంటి నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.. ఈ సభలో మంత్రి వేముల ప్రశాంతరెడ్డి,స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో కొనసాగిన అదానీ ఆందోళన

**మొదటి పేజీ తరువాయి..**
ఈ క్రమంలోనే పార్లమెంట్ నుంచి 16 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలందరూ ఈడీ కార్యాలయం వరకూ నిరసన ర్యాలీ చేపట్టారు. అదానీ అంశంపై విచారణ జరపాలని మెమొరాండం సమర్పించేం దుకు బయలుదేరారు. పాదయాత్ర చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని మధ్యలోనే అడ్డుకున్నారు. 200 మంది ఎంపీలను నిలువరించేందుకు 2000 మంది పోలీసులను మోహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఫలితంగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు బారికేడ్లు పెట్టి ప్రతిపక్ష నేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సెక్షన్ 144 అమల్లో




ఉందని, ఎంపీలెవరూ ర్యాలీ చేయడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. ఇక్కడ ఆందోళనలు చేపట్టడం కుదరదంటూ ప్రకటనలు చేసారు. ప్రతిపక్ష ఎంపీలు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ర్యాలీ కొనసాగించడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అయితే ఈ ప్రదర్శనలో ఎన్సీపీ సహా తృణమూల్ నేతలు పాల్గొన లేదు. ఈరోజు విపక్షాల ఎంపీలు సభ నుంచి ఈడీ కార్యాలయం వరకు మార్చ్ నిర్వహించి అదానీ స్కాంపై గళం విప్పారని కాంగ్రెస్ ట్వీట్ చేసింది. అయితే చివరికి ఢిల్లీ పోలీసులు ఆ తర్వాత ప్రతిపక్ష నేతల బృందాన్ని మాత్రమే వెళ్లేందుకు అనుమతించగా మిగిలిన ఎంపీలు వెను తిరిగి వెళ్లారు. విపక్ష ఎంపీల నిరసనను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పోలీసులు సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ కార్యాలయం వెలుపల భద్రతను పెంచారు. అదానీ గ్రూప్ కుంభకోణం కేసులో మెమోరాండం సమర్పించేందుకు ఈడీ డైరెక్టర్ను కలవబోతున్నామని, అయితే ప్రభుత్వం మమ్మల్ని అడ్డుకుంది, విజయ్చౌక్ వరకు వెళ్లేందుకు కూడా అనుమతించలేదని ఖర్గే మండిపడ్డారు. అదే సమయంలో, రాష్ట్రీయ జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా ప్రభుత్వం నియంతృత్వ ప్రభుత్వమని, ప్రతిపక్షాల గొంతును అణచివేయాలని ఆరోపించారు. నిరసన సందర్భంగా, కాంగ్రెస్తో సహా పలు ప్రతిపక్ష పార్టీలు అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా మూడు పేజీల మెమోరాండం సిద్ధం చేశాయి. అందులో షెల్ కంపెనీలతో సహా అనేక ఆరోపణలు వచ్చాయి. అయితే, దేశీయ వంటగ్యాస్ ధరల పెంపుపై పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్లోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు నిరసన వ్యక్తం చేయడంతో ప్రతిపక్ష పార్టీల ఈ మార్చ్లో తృణమూల్ కాంగ్రెస్ భాగం కాలేదు.
హిండెన్బర్గ్ రీసెర్చ్ నివేదిక వెలువడినప్పటి నుంచి అదానీ గ్రూప్పైనా, ప్రధాని నరేంద్ర మోదీపైనా విరుచుకుపడుతున్న ప్రతిపక్ష పార్టీల సభ్యులు సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదానీ గ్రూప్పై మోసపూరిత లావాదేవీలు, షేర్ల ధరల తారుమారుతో సహా అనేక తీవ్రమైన ఆరోపణలు చేసింది కాంగ్రెస్. అయితే, అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను తప్పు అని పేర్కొంది. కంపెనీ అన్ని చట్టాలు, నిబంధనలను అనుసరిస్తుందని స్పష్టం చేశారు. తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మినహా అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. విపక్ష ఎంపీలు ర్యాలీలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. అదానీ అంశంపై విచారణ జరిపించాలని, అంతేగాక ఆ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్లకార్డులను ప్రదర్శించారు. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో వరుసగా మూడో రోజు ఎటువంటి చర్చ లేకుండానే ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి. బుధవారం కూడా ఉదయం 11 గంటలకు పార్లమెంటు సమావేశాలు ప్రారంభంకాగానే ఉభయసభల్లోని ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ అంశంపై విచారణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి సభ్యులు పట్టుబట్టారు. సభ సజావుగా సాగేందుకు సభ్యులు సహకరిం చాలని లోక్సభలో స్పీకర్, రాజ్యసభలో చైర్మన్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో ఉభయసభలు ముందుగా మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. అనంతరం పార్లమెంటు నుండి ప్రతిపక్షాలు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కార్యాలయానికి ర్యాలీ చేపట్టనున్నట్లు ప్రకటించాయి. భారీ భద్రతాదళాలను మోహరించిన కేంద్రం వారిని ఈడి కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకున్నాయి. దీంతో ప్రతిపక్ష ఎంపిలు తిరిగి పార్ల మెంటుకు చేరుకున్నారు. మధ్యాహ్నం సభలు ప్రారంభమైనప్పటికీ గందరగోళంగా మారడంతో లోక్సభలో స్పీకర్, రాజ్యసభలో చైర్మన్ ఉభయ సభలను గురువారానికి వాయిదా వేశారు.

## ఈడీ విచారణకు హాజరవుతున్నా..

**మొదటి పేజీ తరువాయి..**
రూ.100 కోట్ల ముడుపులపై ఈడీ ఆరా తీశారు. లిఖితపూర్వకంగా కూడా కవిత స్టేట్మెంట్ను ఈడీ అధికారులు రికార్డు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ సరిగా లేదని.. వేధింపులకు గురి చేస్తుందంటూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ లో ఎమ్మెల్సీ కవిత ప్రస్తావించారు. విచారణలో భాగంగా ఈడీ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తుందని.. శారీరకంగా.. మానసికంగా అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారంటూ ప్రస్తావించారు. ఇందుకు చందన్ రెడ్డి అనే సాక్షిని కొట్టటమే నిదర్శనం అని పిటీషన్లో ప్రత్యేకంగా చెప్పుకొచ్చారు. విచారణ సమయంలో తన ఫోన్ను బలవంతంగా లాక్కున్నారంటూ ఈడీ అధికారుల తీరును సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. భౌతికంగా.. మానసికంగా వేధింపులకు గురి చేసే విధంగా అధికారుల ప్రవర్తన ఉందంటూ వాళ్ల వ్యవహార శైలిని కోర్టు ఎదుట.. పిటీషన్ రూపంలో ఉంచారు. బలవంతంగా వాంగ్మూలం తీసుకుంటున్నారని.. ఈడీకి కావాల్సినట్లు వాంగ్మూలం ఇవ్వకపోతే కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఈడీ అధికారులపై ఆరోపణలు చేస్తూ.. పిటీషన్ లో ప్రస్తావించారు. నా విషయంలో ఈడీ అధికారులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని.. మహిళలకు ఉండాల్సిన హక్కులను కాలరాస్తున్నారని.. రాత్రి వరకు విచారణ చేస్తున్నారని పిటీషన్ లో ప్రస్తావించారు. అధికార పార్టీ ఆదేశాల మేరకే ఇలా ప్రవర్తిస్తున్నారని.. మార్చి 16వ తేదీ విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని పిటీషన్ వేశారు. ఈడీ అధికారుల విచారణ తీరు బాగోలేదని.. అందర్నీ భయపెట్టి.. వేధింపులకు గురి చేసి వాంగ్మూలాలు తీసుకుంటున్నారంటూ పిటీషన్ లో కవిత పేర్కొన్నారు. విచారణకు హాజరుకావాల్సిన ఒక్క రోజు ముందు ఈడీ అధికారులపైనే సుప్రీంకోర్టులో కవిత పిటీషన్ వేయటం కలకలం రేపుతోంది.

### దేశానికి చదువుకున్న
## ప్రధాని కావాలి

**మొదటి పేజీ తరువాయి..**
జరిగిన ఒక ర్యాలీలో కేజ్రీవాల్ మాట్లాడుతూ, తమ పార్టీ మధ్యప్రదేశ్లో అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీకి మధ్యప్రదేశ్ ప్రజలు చాలాసార్లు అవకాశాలిచ్చారని, 30 నుంచి 45 ఏళ్ల ఆ పార్టీల ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ఏలాయని, ఇప్పుడు ఆప్కు ఒక అవకాశం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. ఢిల్లీ, పంజాబ్లో అమలు చేస్తున్న విధంగానే ఇక్కడి ప్రజలకు కూడా ఉచిత విద్యుత్, విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కరోనా వైరస్ను తరిమికొట్టేందుకు ప్లేట్లు వాయించాలని ప్రజలను ప్రధాని కోరారని, ప్రజలు అలాగే చేశారని, అయితే కరోనా పోయిందా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. అందుకే ప్రధానమంత్రి అయిన వ్యక్తి బాగా చదువుకుని ఉండాలనేది తన నిశ్చితాభిప్రాయమని చెప్పారు.

దేశ రాజధానిలో విద్య, ఆరోగ్య రంగంలో వినూత్న మార్పులను సిసోడియా, సత్యేంద్ర జైన్ తీసుకువచ్చారని, అందుకు ప్రతిగా వారిని అరెస్టు చేశారని ప్రధానిని విమర్శించారు. విపక్షంలో ఉండి అవినీతి చేయరాదని, బీజేపీలో చేరిన తర్వాత ఆ పని చేయవచ్చని బీజేపీ సిద్ధాంతంగా ఉందని ఆరోపించారు. అవినీతిపరుడైన వ్యక్తి ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు కూల్చేస్తారు. అంతేకానీ స్కూళ్లు, ఆసుపత్రులు నిర్మిస్తారా? అని ఆప్ నేతలను ప్రస్తావిస్తూ ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆప్ రూపంలో ఒక ప్రత్యామ్నాయం ప్రజల ముందు ఉందని, ఒక్కసారి ఆప్కు అవకాశం ఇవ్వాలని, ప్రజలకు న్యాయం చేయలేని పక్షంలో మళ్లీ తాను జనం ముందుకు రానని కేజ్రీవాల్ తెలిపారు.

# కాంగ్రెస్ రాజ్ భవన్ ముట్టడి

**మొదటి పేజీ తరువాయి..**
రంగ సంస్థలను ప్రధాని మోడీ నిర్వీర్యం చేస్తూ వ్యవస్థలను దిగజార్చుతుండన్నారు. 130 కోట్ల దేశ ప్రజలకు చెందిన సంపదను కార్పొరేట్లకు పంచి పెడుతూ ప్రజలను పేదలుగా మార్చుతున్న మోడీప్రజలకు చెందిన దేశ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. మోడీ పాలనలో దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నదన్నారు. ఆదాని ఆర్థిక నేరం గుట్టును బట్టబయలు చేసిన అమెరికా చెందిన హిడెన్ బర్గ్ సంస్థ వెల్లడించిన నిజాలపై చర్చించాలని భట్టి అన్నారు. ఎల్ఐసి లాంటి సంస్థలను దివాలా తీయించి ఆర్థిక నేరానికి పాల్పడిన ఆదానిని అరెస్టు చేయకుండా అడ్డుకుంటున్న ప్రధాని మోడీ తీరును ఆయన తప్పుపట్టారు. ఆదాని ఆర్థిక వ్యవహారం పై ప్రధాని మోడీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. క్రోనీ క్యాపిటలిస్టులకు మోడీ దోచిపెడుతున్న దేశ సంపద ప్రజలకు చెందాలని పోరాడుతున్నది కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు పలకాలని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి పాలకులను తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. పోలీసు నిర్బంధాలు, అరెస్టులు చలో రాజ్ భవన్ ఉద్యమాన్ని అడ్డుకోలేరన్నారు. ఎన్ని నిర్బంధాలు విధించినా, కేసులు పెట్టినా ప్రజల కోసం మా పోరాటం ఆగేది లేదన్నారు.
రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తెలంగాణ వ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు భట్టి కృత జ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా ఇలాంటి పోరాటాలు చేయాల్సి వుంటుందన్నారు.

# మొదలైన ఇంటర్ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి..**
చేస్తున్నాయి. విద్యార్థులకు ఏ ఇబ్బంది తలెత్తినా 040 – 24601010, 040 – 24655027 నంబర్లకు ఫోన్ చేయవచ్చని బోర్డు అధికారులు సూచించారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్లో మొత్తం 10,03,990 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 4,84,197 కాగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,19,793 మంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,489 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి 20-25 పరీక్ష కేంద్రాలకు కలిపి ఒక అంబులెన్సును సిద్ధంగా ఉంచారు. ఇకపోతే తొలిరోజు కొన్ని అపశృతులు తప్పలేదు. నిముషం ఆలస్యం విషయాన్ని విద్యార్థులు సీరియస్గా తీసుకోకపోవడంతో పలుచోట్ల పరీక్షకు దూరమయ్యారు. ఇంటర్ పరీక్షలంటే ముందుగానే పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలని, సమయం కంటే కాస్త ముందుగానే సెంటర్కు చేరుకోవాలని బోర్డు చేసిన హెచ్చరికలను బేఖాతర్ చేశారు. ఓ విద్యార్థి పరీక్షా కేంద్రానికి గూగుల్ మ్యాప్ను ఆధారంగా చేసుకొని బయలుదేరాడు. చివరికి ఆ గూగుల్ రాంగ్ లొకేషన్ చూపించింది.. ఇంకేముంది.. అసలు పరీక్షా కేంద్రం ఎక్కడుందా ? అంటూ వెతుక్కొని అక్కడికి చేరుకునేసరికి అరగంట ఆలస్యమైపోయింది.. చేసేదేమిలేక ఇక ఇంటిదారి పట్టాడు ఆ విద్యార్థి....! ఈ ఘటన ఖమ్మంలోని ఎన్ఎస్ పి ప్రభుత్వ పాఠశాలలో జరిగింది.తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకే పరీక్షలు ప్రారంభమవుతాయని, ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని నిబంధన కూడా ఉంది. ముందే ఎగ్జామ్ సెంటర్ చూసుకోవాలి.. గంట ముందుగానే సెంటర్కు చేరుకోవాలని విద్యార్థులకు అధికారులు



విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ముందుగానే ఎగ్జామ్ సెంటర్ను చూసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇకపోతే ప్రైవేట్ విద్యాసంస్థలకు ముకుతాడు పడనుంది. కొన్ని కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు టీవీల్లో, పేపర్లలో ఎక్కడ చూసినా వాళ్ల యాడ్స్ కనిపిస్తుంటాయి. అన్ని గ్రూప్స్లో మా కాలేజీ టాప్, ర్యాంకులన్నీ మావే అంటూ ప్రచారం చేసుకుంటారు. అంతేకాకుండా ఒక కాలేజీలో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థి ఫొటోని అన్ని కాలేజీ పోస్టర్లలో వాడుకుంటున్నారు. దీనివల్ల పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా తప్పుదోవ పట్టే అవకాశం ఉందని, కార్పొరేట్ కాలేజీలో చదివించాలనే ఆకాంక్షతో సమాజంలో ఒక రేస్ జరుగుతుందని, అలాంటి యాడ్స్ ని ఆపించాలని చాలాకాలంగా సదరు కాలేజీలపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఏ కాలేజీ అయినా ఇకపై అప్రకటన ఇవ్వాలంటే ఇంటర్ బోర్డు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. యాడ్ కంటెంట్ నియంత్రణ, ఇతర విద్యా సమస్యలపై బోర్డు ఏర్పాటు చేసిన ఎనిమిది మంది సభ్యుల కమిటీ ఈ మేకు మార్గదర్శకాలను రూపొందిస్తోంది. ఒక టాప్ ర్యాంకర్ ఫొటోను ఇతర కాలేజీ యాడ్స్ లో వాడినట్లయితే కంటెంట్ మోడరేషన్ కింద సంబంధిత కాలేజీపై చర్యలు తీసుకోనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రెటరీ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎక్స్ట్రా క్లాసులు, స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. దీనివల్ల విద్యర్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఈ సమస్యపై కూడా త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు నవీన్ తెలిపారు. టీచర్లకు వచ్చే ఏడాది నుంచి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నారు.

## త్వరితగతిన పనులు పూర్తి కావాలి

### కలెక్టర్ శిక్తా పట్నాయక్

**భీమదేవరపల్లి మార్చి 15 (ప్రజామంటలు):** మన ఊరు–మన బడి పనులు మార్చి చివరి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ గట్ల నర్సింగాపూర్ లో 'మన



ఊరు–మన బడి' పథకం కింద కేటాయించిన పాఠశాలల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొన్నేళ్లుగా ఎలాంటి సదుపాయాలకు నోచుకోని ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయడానికి తీసుకొచ్చిన గొప్ప పథకం మన ఊరు – మన బడి అని అన్నారు. ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ నిర్మాణం పూర్తి చేశాకే మిగతా ప్రహరీ, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో, ఎంపీవోలు రోజువారీగా పాఠశాలల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులను పర్యవేక్షించాలన్నారు. మరోవిడత సమావేశం లోపు దాదాపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



గొల్లపల్లి మండలం రాపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "కంటి వెలుగు" కార్యక్రమాన్ని ప్రారంభించిన రాపల్లి సర్పంచ్ నల్ల శ్యామ్, ఉప సర్పంచ్ గంద్ర సత్యం రావు, ఎంపిటిసి కుచాడి మంజుల రవీందర్. పాల్గొన్న వార్డ్ మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది





జగిత్యాల పట్టణ 36 వ వార్డు "కంటి వెలుగు" కార్యక్రమంలో పాల్గొన్న శాతావాహన యు.పి.ఎస్. వాణి నగర్ డైరెక్టర్స్ వనమాల గంగాధర్, రజని, ఉపాధ్యాయినీలు తరుణి, లహరి, మమత, లక్ష్మి ప్రసన్న, శ్వేత మరియు విద్యార్థినీ విద్యార్థులు



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గా నియమితులైన బాల్దె సిద్ధలింగంకు శుభాకాంక్షలు తెలిపిన కె.కె. హాస్పిటల్ డాక్టర్ సుల్తాన్ రాజా, గన్ను కార్తీక్.



గూడెల్లి పద్మావతి వర్ధంతి సందర్భంగా కూతురు అల్లుడు బచ్చు రాణి యాదగిరి జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం. పాల్గొన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మని కుమార్, ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్. సభ్యులు టీ. సంతోష్, రాజు, శివ తదితరులు


# ఇది చివరి కోరిక కాదు. ఈ కోరిక నా కోసం కాదు.

బి ఎస్ రాములు 8331966987

శతాధిక గ్రంధకర్త, తెలంగాణ రాష్ట్ర బి.సి. కమిషన్ మాజీ చైర్మన్

" ఈ బతుకు నాది కాదు
ఈ కోరిక నా కోసం కాదు
ఈ బతుకు నాకోసం కాదు
నా వృత్తి నా ఉద్యోగం నాకోసం కాదు
నా ఆంధోళన నా ఉద్యమం
నా ఈ యుద్ధం నాకోసం కాదు
ఈ ప్రయాణం నా గమ్యం నాకోసం కాదు
నా ఆచరణ ఈ రచన ఈ లక్ష్యం
ఈ వాదం ఈ ఆశ నాకోసం కాదు
నా ప్రేమ నా హృదయం నాకోసం కాదు. నా వేదన నా విసుగు నాకోపం
నా ఈ దుఃఖం నాకోసం కాదు.
నా ఉత్తేజం నాకర్తవ్యం నాకోసం కాదు
నా ఆశయాలు ఈ విజయాలు
నాకోసం కాదు.
నేనున్నది నే బతుకుతున్నది
నాకోసం కాదు.
ఈ బతుకు నాది కాదు.
ఈ బతుకు నాకోసం కాదు.
ఈ కోరికలు నా కోసం కాదు."
"కోరికలు దుఃఖానికి హేతువు అన్నాడు బుద్ధుడు"

అయితే ఆధునిక కాలంలో కోరికలు ఎప్పటికప్పుడు కొత్త కోరికలు లేకుండా సామాజిక జీవనం అభివృద్ధి సాధ్యం కావడం లేదు. అందువల్ల నాకు కొన్ని కోరికలున్నాయి. ఇవి చివరి కోరికలు కావు. నా కోరికలు కావు. జీవన గమనం లో అనుభవం లో పుట్టుకు వచ్చిన కోరికలివి. నేను 1987 నుండి తాత్విక భావజాల రంగంలో "ఆలోచన ఆచరణలో మధ్య వైరుధ్యం" తో మొదలు పెట్టినాను. దీనిపై అరుణతార మాస పత్రికలో రెండేళ్లపాటు చర్చలు జరిగాయి. అదే కాలంలో ఉదయం దిన పత్రికలో కుల సమస్యపై రాసాను. 1991లో గతితర్క తత్వ దర్శ న భూమిక" రాసాను. గతితర్కం అంబేద్కరిజం మార్క్సిజం, అంబేద్కరిజం సోషలిజం, బహుజన తత్వం , మొదలుకొని చాలా రాసినాను. బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం అనే పుస్తకం ఇటీవల వెలువరించినాను ఇలా అనేక పుస్తకాలు వేసినాను. ప్రసంగాలు చేసినాను. ఉద్యమాలు నిర్మించినాను . ఆరెస్సెస్ లో పని చేస్తూ యం యస్ గోల్వాల్కర్ గురూజీని చూసినాను. శ్రీధర్ జీతో కల్లెపు విద్యాసాగర్ జీ తో కలిసి పని చేసినాను. ఎందరినో చూసినాను. వరవర రావు అల్లం రాజయ్య త్రిపురనేని మధుసూదన రావు గద్దర్, కూర రాజన్న, కొండపల్లి సీతారామయ్య, ముప్పావు లక్ష్మణరావు గణపతి, తో కలిసి పని చేసినాను. బహుజన ఉద్యమంలో సత్యమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ, విజిఆర్ నారగోని, దళిత కళామండలి మాస్టార్జీ, కాన్సీరాం, బొజ్జా తారకం , కత్తి పద్మారావు , ఉ సాంబశివరావు ఇంగిలాల రామ చంద్ర రావు , చార్వాక రామకృష్ణ లతో , కెయస్ చలం , కంచ ఐలయ్య, గూడ అంజయ్య తో కలిసి పని చేసిపని చేసినాము. 1992 నుండి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రచయితల కళాకారుల మేధావుల ఐక్య వేదిక గా దరకమే ఐక్య వేదికను నిర్మించినాము. బుద్ధుడు నుండి మహాత్మా జ్యోతిరావు పూలే అంబేద్కర్ పెరియార్ రామస్వామి నాయకర్ ల వారసత్వాన్ని స్వీకరించినాను. వెయ్యేళ్ల సాహిత్య చరిత్ర లో , భావజాల చరిత్ర లో నూతన చరిత్ర సృష్టించినాము. 1996 నుండి అందరం కలిసి తెలంగాణా మలి దశ ఉద్యమాన్ని ప్రారంభించినాము. అల్లం నారాయణ, , ఘంటా చక్రపాణి, , పాశం యాదగిరి , గద్దర్ , గోరటి వెంకన్న , అందెశ్రీ , జయశంకర్ , వెంకట నారాయణ తదితరలందరం కలిసి మలి దశ తెలంగాణ ఉద్యమం నిర్మించినాము. బీసీ ఎస్సీ ఎస్టీల నాయకత్వంలో తెలంగాణ రావాలని కోరినాము ప్రచారం చేసినాము. నిర్మాణం చేపట్టినాము. 2005 నుండి కెసిఆర్ తో కలిసి పని చేసినాను. పలు వ్యాసాలు రాసినాను. పుస్తకాలు వేసినాను. కలిసిన వారికి పుస్తకాలు ఇచ్చినాను. గతితార్కిక తత్వ దర్శనం భూమిక మూడు ముద్రణలు అయిపోయాయి. మిగతా రచనలు అనేకసార్లు పత్రికల్లో పుస్తకాల్లో పునర్ ముద్రణ పొందాయి. భారతీయ చరిత్ర శూద్ర దృక్పథం ప్రచురించినాను. మూడేళ్లకో కొత్త తరం వస్తున్నది. చదివేవారికి ఎందరికో పిడిఎఫ్ లో పుస్తకాలు పంపినాను. తెలంగాణ ఉద్యమం కోసం 42 పుస్తకాలు వేసి పంచినాను. తెలంగాణ తల్లి రూప కల్పన చేసినాను. మార్క్సిజం లో తీసుకోవలసినవి వదిలేయాల్సినవి విశ్లేషించినాను. భారత రాజ్యాంగం వెలుగులో ప్రజాస్వామ్య సోషలిజం ఓటు హక్కు విలువను భారత రాజ్యాంగం విశిష్టతను తెలిపినాను. 74 ఏళ్ల వయసిపుడు. 50 ఏళ్లుగా సామాజిక ఉద్యమాలలో పని చేస్తు అనేక కథలు నవలలు రాసినాను . 102 పుస్తకాలు చేసినాను. దరకమే ఐక్య వేదిక , విశాల సాహిత్య అకాడమీ నిర్మించినాము. ఎందరో రచయితలను కళాకారులను జర్నలిస్టులను తయారు చేసినాము. ఎందరి రచనలో ప్రచురించినాను. తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ గా పని చేసినాను. భారత రాజ్యాంగం లో బీసీ ఎస్సీ ఎస్టీల అంశాలు కలిపి బీసీ నోట్ బుక్ వేసినాము . బీసీ కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ఆంజనేయ గౌడ్, జూలూరు గౌరీశంకర్ లు నివేదికల రూప కల్పనకు రాష్ట్ర మంతట అధికార హోదాలో పర్యటించినాము. ప్రభుత్వం ఎలా పని చేస్తుందో స్వయంగా అనుభవం పొందినాము. సోవియట్ రష్యా విప్వం గురించి అనేక రచనలు చదివినఉప్పొంగినాము. చైనా వప్లవం మన దేశానికి నమూనా అని ముందుకు సాగినాము. 1953 లో రష్యా, చివరకు 1985 లో కుప్పకూలి 15 దేశాలుగా విడిపోవడం చూసి కలత చెందినాము. మావో అనంతరం కొద్దిమందిని సంపన్నులను కానీయండి అనే నినాదంతో ప్రయివేటు పెట్టు పెట్టుబడి దారులను సృష్టించడం చూసినాము. రష్యా చైనా క్యూబా విప్లవాలతో ప్రపంచ



గమనంలో వచ్చిన పరివర్తన చూసినాము. స్వేచ్ఛలేని చోట మానవ హననం అధికారంతో చేసిన అత్యాచారాలు ఎన్నో గమనించినాము. అధికారం అవినీతి పరున్ని చేస్తుంది. సర్వాధికారం సర్వ భ్రష్టున్ని చేస్తుంది. అధికారంలో వుండే వారికి వ్యతిరేకంగాసాగే ఉద్యమాలు ఆ తరువాత అంతకన్నా పెద్ద అధికారమై అణిచి వేస్తుందని లెనిన్ రాజ్యం విప్లవం పుస్తకంలో చదివినట్టే జరుగుతున్నదని చూసినాము. రెండు ప్రపంచ యుద్ధాల వినాశనాన్ని చూసినాము. అమెరికా యూరపు దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ శతాబ్దాలుగా కొనసాగడం చూస్తున్నాము. గ్లోబలైజేషన్ చైనా పోటీ పడి ఎదడం చూస్తున్నాము. కోట్లాది ప్రజల త్యాగాలతో నిర్మించిన సామ్యవాద ఏక పార్టీ నియంతృత్వ వ్యస్థలు నాలుగు దశలకే కుప్ప కూలి పెట్టుబడి దారీ సమాజంగా పరివర్తన చెందడం చూసినాము. భారత రాజ్యాంగం సరిగా అనుసరిస్తే ప్రజా స్వామ్యం బహుళ పార్టీ వ్యవస్థ , యే మానవ హక్కులకు , స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఆత్మ గౌరవానికి హామీ ఇస్తుందని అనుభవం మీద తెలుసుకున్నాము. ప్రతి మనిషికి ఒకే ఓటు ఒకే విలువ అందరికీ సమాన హక్కులు లోని విశిష్టత తెలుసుకున్నాము. ప్రజలు తలుచుకుంటే ప్రభుత్వాలను ఎన్నికలతో ఓటు హక్కు తో ఎలా మార్చ గలుగుతున్నారో చూసినాము. అందుకని యువ తరమా! మా అధ్యయనాలు అనుభవాలు ప్రపంచ పరిణామాలు మా అవగాహనను పెంచాయి. ఆధునిక పరిస్థితులలో ఆధునికంగా ఆలోచించడం అనివార్యం చేశాయి. యువతరం ముఖ్యంగా నలభయి ఏళ్ల లోపు యవతరం రాజ్యాధికారం చేపట్టడం అవసరం. మహిళలకు సమాన హక్కులు చట్ట సభల్లో బీసీలకు మహిళలకు సగం స్థానాలు ప్రాతినిధ్యం రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేయవలసి వుంది. 1932 పూనా ఒప్పందం నాటి నుండే రావలిన బీసీల ప్రాతినిధ్యం ఇప్పటికైనా కల్పించడం అవసరం . అమెరికా రష్యా చైనా ఆస్ట్రేలియా యూరుపు దేశాల వలె ప్రజల ప్రాతినిధ్యం పెంచడానికి లోక సభలో 2600 సీట్లు , రాజ్య సభలో 1200 సీట్లు , శాసన సభల్లో మూడు రెట్లు సీట్లు పెంచుకోవలసి ఉన్నది. అపుడే ప్రజల ప్రాతినిధ్యం ప్రపంచ దేశాల వలె కొనసాగుతుందని గమనించినాము. యువతరం ప్రపంచ చరిత్ర అధ్యయనంతో దేశీయ చరిత్ర పరిణామాల సమేమేళనంతో ఆదర్శ వంతంగా ప్రభుత్వాలను కుల మతాలకు అతీతంగా నడిప వలసిందిగా నిరుద్యోగం సమస్య పరిష్కరించి అందరికి ఉపాధి కల్పించ వలసిందిగా కోరుతున్నాను. సమాజాన్ని అభివృద్ధి పథంలో లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ల వలసిందిగా కోరుతున్నాను. ఇదే నా కోరిక. ఇది నా చివరి కోరిక కాదు. ప్రపంచంలో నిరాయుధీకరణ జరగాలి. ఐక్య రాజ్య సమితి ప్రపంచ ప్రభుత్వంగా ఎదగాలి. పాస్ పోర్టు ఆధార్ కార్డు తప్ప వీసా అవసరం లేని విధంగా ప్రపంచీకరణ అందరి ఆమోదంతో శాంతియుతంగా సాగాలి. ఇంకా ఎన్నో కొత్త కోరికలున్నాయి. బుద్ధుడు కోరిన శాంతియుత పరివర్తనకు మరెన్నో కొత్త కోరికలు . ఈ కోరికలు నా కోసం కాదు.

-బి ఎస్. రాములు, సామాజిక తత్వవేత్త

## పట్టించుకోని ప్రభుత్వాలు

# అలమటిస్తున్న విశ్వబ్రాహ్మణులు

**ఎల్కతుర్తి మార్చి 15 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో పంచదాయలైన పంచ వృత్తులకు చెందిన విశ్వబ్రాహ్మణులు అర్థాకలితో అలమటిస్తూ ఏ రోజుకు ఆరోజు కష్టంగా జీవనం సాగిస్తున్నారు. ఎన్నో కష్టాలు అర్ధి క ఇబ్బందులు ఎదుర్కొన్నా కూడా వారిని పట్టించుకునే నాథుడు లేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విశ్వబ్రాహ్మణల బతుకులు మారుతాయని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశ్వబ్రాహ్మణులు కీలకపాత్ర వహించి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసినా కూడా ప్రభుత్వము నెమ్మకు నీరు ఎత్తినట్లు ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం. శో చనియమని హన్న కొండ జిల్లా అధ్యక్షులు శృంగారపు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు గత సంవత్సరం 2021 22 సంవత్సరంలో కూడా బడ్జెట్లో విశ్వబ్రాహ్మణులకు 250 కోట్లు కేటాయించామని ప్రభుత్వం ప్రకటించింది కానీ 250 కోట్లలో పదుల సంఖ్యలో కూడా నిధులు మంజూరు కాలేదు అట్టి విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి సంక్షేమం కూడా జరగలేదు మరియు 2023 సంవత్సరంలో బడ్జెట్లో వేలకోట్లు విశ్వబ్రాహ్మణులకు కేటాయిస్తారని చెప్పి విశ్వబ్రాహ్మణులు బడ్జెట్ కోసము ఎంతో ఎదురు చూసినారు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడు తమ ఇంట్లో టీవీల్లో ముందు కూర్చొని విశ్వబ్రాహ్మణులకు బడ్జెట్లో వేలు కేటాయిస్తారని చెప్పి ఎదురు చూసినారు కానీ ఆ టీవీ వార్తల్లో విశ్వబ్రాహ్మణుల గురించి ఎలాంటి ప్రస్తావన రాకపోయేసరికి అందరూ నిరాశకు గురయ్యారు ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణులను ఓటు బ్యాంకు గా ఉపయోగించుకుంటున్నారని తప్ప వారి సమస్యల గురించి నాయకులు కానీ ప్రభుత్వ యంత్రాంగ%శీ% ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే కాని డొక్కాడని వారు ఏ రోజు పని చేస్తే ఆరోజు కుటుంబాన్ని గడిపే దీన స్థితిలో ఉన్నారని ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు గాని విశ్వబ్రాహ్మణులు బతుకులు ఏ మాత్రం మారడం లేదని విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు ప్రభుత్వ నుండి ఇంతవరకు ఇలాంటివి లేకపోవడం శోచనీయం మని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాలు పాలకులు విశ్వబ్రాహ్మణుల ఆర్థిక ఇబ్బందుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారిని అర్ధి కంగా అభివృద్ధి పరచడానికి సంక్షేమ పథకాలు ప్రత్యేకంగా కేటాయించాలని విశ్వబ్రాహ్మణులు పనులు చేసే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వారికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని మరియు పట్టణంలో గానీ గ్రామీణ ప్రాంతంలో కాస్త కూ స్తూ పనులు చేస్తున్న క్రమంలో అటవీశాఖ అధికారులు దాడులు చేస్తూ వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారని మరియు వృత్తి చేసుకునే వారికి కనీసం మూడు మీటర్లు సైజు కల్ప నిల్వ ఉంచుకునేందుకు అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని వారు కోరారు. ఆర్థికంగా వెనుక పడి ఉన్న విశ్వబ్రాహ్మణులకు విద్య వైద్య సౌకర్యం ఉచితంగా కల్పించాలని వారు కోరారు. నిరుద్యోగులకు దళిత బంధు మాదిరిగానే విశ్వబ్రాహ్మణులు కూడా కనీసము ఒక లక్ష రూపాయలు మనిషికి విశ్వకర్మ బంధు ప్రభుత్వం ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని వారు సూచించారు. నిరుద్యోగులైన విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వము ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు.



# జనగామ మార్కెట్ కమిటీ నియామకం

**జనగామ మార్చి 15 (ప్రజామంటలు):** ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న నామినేటెడ్ పదవులు ఎట్టకేలకు జనగామ మార్కెట్ కమిటీ ని ప్రకటించారు. పదవులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ బుధవారం వ్యవసాయ శాఖ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన ఉద్యమకారులు బాల్దె సిద్ధి లింగం, వైస్ చైర్మన్ గా రఘునాథ్ పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మున్సిపట్ల విజయ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నూనెముందల యాకస్వామి గౌడ్, శివ రాత్రి రాజు, మాల రాజులను నియమించారు. మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించిన మంత్రి దయాకర్ రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తోపాటు ఎమ్మెల్సీలు పార్టీ రాష్ట్ర జిల్లా నేతలకు కమిటి కృతజ్ఞతలు తెలిపింది. రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు



వారికి అందే విధంగా పాటుపడతానని రైతుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని వారు అన్నారు.

## కాన్షిరాం 89వ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి మార్చి 15 (ప్రజామంటలు):** తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలను ములుకనూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ



వేడుకలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల చేరాలు, జిల్లా కార్యదర్శి తాల్లపెల్లి జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభివృద్ధికి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాల్లపల్లి ఐలయ్య, బొల్లంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆసరా ఆధ్వర్యంలో

## వరల్డ్ కన్స్యూమర్స్ రైట్స్ డే ఓరియంటేషన్

**హన్మకొండ మార్చి 15 (ప్రజామంటలు):** ప్రపంచ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా.. ఆసరా (అడ్వకేట్స్ అసోసియేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్) ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది విద్యార్థులకు కన్స్యూమర్ రైట్స్, మీద అవగాహన




కల్పించారు. తొమ్మిది రాష్ట్రాల వ్యాప్తంగా ఈరోజు మా చీఫ్ పాట్రన్ అభి బలి సుల్తాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాషికంటి సతీష్ కుమార్ మాట్లాడుతూ.... పలు సంస్థలు, వ్యాపారులు ఆకర్షణీయమైన ప్రకటనలతో తమ ప్రొడక్ట్స్ నాణ్యత లేని వస్తువులు ప్రజల కు అంట గడుతున్నారన్నారు. దీంతో వినియోగదారులు కోట్ల కొద్ది సొమ్మును మోసపోతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు కన్స్యూమర్ రైట్స్ మీద అవగాహన మరింత పెంచే కార్యక్రమాలు మరిన్ని ఎక్కువగా చేపడతామని తెలిపారు.

# ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్న మోడీ!

కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. కేవలం ఆదానీ వ్యవహారంతో పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయి. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. ఆదానీ వ్యవహారంతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్న విపక్షాలు మోడీ లక్ష్యంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించి నట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ ఈ నెలాఖరులోగా అంటే మార్చి 31 లోగా లింక్ చేయాల్సిందే. దీనిక కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుంటున్నారు. ఇది కూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జీఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జీఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. వచ్చే నెల అంటే ఏప్రిల్ నుంచి ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించ బోతున్నారు. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. పెట్రోధరలు మంటపెడుతు న్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతు న్నారు. అచ్చేదిన్‌కు



నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం,కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతున్నారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడు తున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే గత ఎనిమిదేళ్ల కాలం గడిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక ఆర్థిక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్టాలి. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి. మంచిరోజులు ముందున్నాయని చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ వల్ల ప్రజలకు మంచిరోజులు పోయాయి. ప్రధాని మాటల్లో మాత్రమే వినిపించే 'అచ్చేదిన్' ప్రజలను దుర్భర పరిస్థితుల్లోకి నెట్టిందని గుర్తించడం లేదు. ప్రస్తుతం పరిస్థితులు మాత్రం దేశాన్ని కలవరపెడు తున్నాయి. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. ద్రవ్యోల్బణం అదుపు కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కాంక్షించి నరేంద్ర మోడీకి మరోమారు అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. కేంద్ర ప్రభుత్వం 2016లో పెద్దనోట్ల రద్దు నిర్ణయం ఓ పనికిమాలిన చర్యగా రుజువయ్యింది. కేంద్ర సర్కారు ఉరుము లేని పిడుగులా పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించిన కారణంగా.. ఆ తర్వాత పరిణామాలు దేశ ప్రజలతోపాటు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద నోట్లరద్దు వల్ల ప్రజల ప్రాణాలు పోవడం, కంపెనీలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతినడం తప్ప ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. ఇంట్లో ఉండే మహిళలు అత్యవసర సమయంలో ఖర్చు పెట్టుకొనేందుకు చేసే పొదుపు కూడా ఆవిరయ్యింది. నోట్ల రద్దు నాటికి దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ రూ.15.44 లక్షల కోట్లు అని, రూ.15.31 లక్షల కోట్లు తిరిగి బ్యాంకులకు వచ్చిందని వివరించారు. 99.3 శాతం డబ్బు తిరిగి వచ్చిందని ఆర్‌బిఐ ప్రకటించింది. మరి నల్లధనం ఎక్కడ బయటపడిందో మోడీ నేటికీ చెప్పడం లేదు. రద్దు ప్రభావం వల్ల 62 లక్షల మంది ఉపాధి కోల్పోయారు. ఆర్థిక వ్యవస్థకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. కొత్త నోట్ల ముద్రణ కోసం ఆర్బీఐ చేసిన ఖర్చు రూ.21 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. అంతేనా అంటే దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. నోట్ల రద్దుకు ముందు జీడీపీ వృద్ధిరేటు 2016-17లో 8.3 శాతం ఉంటే, 2017-18లో 6.8 శాతానికి, 2018-19లో 5.6 శాతానికి, 2019-20 నాటికి 3.9 శాతానికి పడిపోయింది. తాజాగా పాన్ ఆధార్ లింక్, జీవితబీమాపై పన్నుపోటు వంటివన్నీ కూడా ప్రజల జీవితాలను ఛిద్రం చేసి వారిని రోడ్డున పడేసివిగా ఉన్నాయి. వీటిపై యుద్ధం చేయాల్సిందే. ప్రజలు నేరుగా పోరాటాలకు దిగాల్సిందే. నిజానికి ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాలు, చర్యలు దేశ ప్రగతికి, మెరుగైన జీవితానికి ఉపయోగపడాలి. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడాలి. కానీ మోడీ తీసుకుంటున్న ఏ నిర్ణయం కూడా ప్రజల జీవితాలను మెరుగు పరిచేలా లేదు. ప్రజల నడ్డివిరిచే నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే ప్రజల నిర్ణయాలకు పాలకులు బలికాక తప్పదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...


-ఎడిటర్

## కథ కంచికి, మనం ఇంటికి

భద్రాచలం గోదావరి తీరంలో తాబేలు, చీమ కలసి మాట్లాడుకో సాగాయి.

"మిత్రమా ఎక్కడి నుండి వచ్చావు!?" అని పలకరింపుగా అడిగింది తాబేలు.

"మాదీ మన్నే సీమ చర్ల దగ్గర, చీమలపాడు సర్లే కానీ మరి నీవు ఎక్కడి నుండి వచ్చావు!?" అని అడిగింది చీమ చిరునవ్వు నవ్వుతూ.



"మాది కోనసీమ రామచంద్రపురం దగ్గర కూర్మాపురం" తాపీగా అంది తాబేలు.

"చాలా దూరం నుండి వచ్చావే భక్తి యాత్ర ఏంటి!?" అని చిన్నగా అంది చీమ ."పాదయాత్ర "అనీ పకపక నవ్వింది తాబేలు.

"అవును యాత్ర అంటే గుర్తొచ్చింది నీవు కుందేలతో పరుగు పందెం ఏ ఉద్దేశంతో పాల్గొన్నావు?" "సదుద్దేశంతోనే " "అయినా నీవు కుందేలతో ఎలా పరుగే డదామనుకున్నావో ?" "ఏముంది నామీద నాకున్న నమ్మకమే మిత్రమా "అని నవ్వింది తాబేలు .

"ఏమైనా నీవు గట్టి వాడి(దాని)వే" అంది చీమ ."నీకు నమ్మకం లేకపోతే నా వీపు ను కొట్టి చూడు" అని తలవంచింది తాబేలు.

"అది కాదు నీ గెలుపు గురించి బడి పిల్లలు కథల కథలుగా, తరతరాలుగా చదువుకుంటున్నారు, చెప్పుకుంటున్నారు కదా !!ఆ గెలుపు, మలుపు ఏంటో నా చెవిలో చెప్పవచ్చు కదా" అని చీమ చిన్నగా అడిగింది.

'ఏముంది నా లక్ష్యమే నాలో చైతన్యం తెప్పించింది ,నాకు ఆశ భావాన్ని కల్గిం చింది, నన్ను గెలిపించింది. ఇక కుందేలు నిర్లక్ష్యం నిద్రను రప్పించింది, అహంకారాన్ని కలిగించింది, తనను ఓడించింది లే కానీ ఇందులో నాదేముంది బోడి గొప్ప నీ కథ మాత్రం మామూలు కథ మిత్రమా చెప్పు!? రాజుగారు, ఏడుగురు కొడుకులు, వేట, ఏడు చేపలు, ఆవు , గడ్డిమోపు,పాలేరు అవ్వ, పిల్లాడు నీతోనే కదా కథ ముగిసేది పిల్లలు జేజేలు చెప్పేది."అడిగింది తాబేలు.

"ఏముంది మామూలే కదా" అంది చీమ.

"మామూలే ఏంటి మిత్రమా నాకు తెలిసి నీ కథ కథల్లోనే జేజమ్మ కథ అని కదా లోకంలో పేరుంది. పిల్లల్లో ఆటు సృజనాత్మకత, ఇటు సందేశాత్మకంగానూ కథ సాగింది కదా !?"అని గట్టిగా అడిగింది తాబేలు.

"అవుననుకో ఇందులో నాదేముందని" మళ్లీ చీమ నవ్వింది.

"ఏమీ ఉండకపోవడం ఏమిటి ఎన్నో ప్రశ్నలు అన్నింటికీ బదులు ఇవ్వడం పెద్దలకు కూడా వినాలనిపిస్తుంది, చదవాలనిపిస్తుంది. అయినా నీ పుట్టలో వేలు పెడితే కుట్టేస్తావా మిత్రమా!?, పాపం చిన్న కుర్రాడు కదా నీకు జాలి అనిపించలేదా అంతలా కుట్టేశావ్!?" అని మళ్ళీ అడిగింది తాబేలు.

"తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు తప్పే కదా !అజ్ఞానంతో నిప్పు పట్టుకుంటే కాలకుండా ఉంటుందా ఏంటి? తప్పు చిన్నదా ,పెద్దదా తప్పు చేసింది చిన్న వాళ్లా, పెద్ద వాళ్లా అని ఉండదు కదా ఎవరికైనా శిక్ష తప్పదు కదా? పిల్లాడు అల్లరి చేశాడేమో వాళ్ళ అవ్వ కూడా పట్టించుకోలేదు, పిల్లాడి అల్లరిని అదుపు చేయడానికి నా బంగారు పుట్టలో వేలు పెట్టీ పెట్టగానే నేను కుట్టాను అయినా ఆ శివుని ఆజ్ఞ లేనిదే నేను ఎవరినైనా ,ఎప్పుడైనా కుట్టానా చెప్పు?" అని అడిగింది చీమ.

"ఏదేమైనా మరేదైనా నీ కథ చాలా చాలా బాగుంటుంది మిత్రమా" అని మళ్ళీ మళ్ళీ అంది తాబేలు.

" నాదైనా, నీదైనా, మరెవరిదైనా అన్ని కథలు పిల్లల మంచికే కదా " చిరాకుగా మొహం పెట్టి అంది చీమ.

"సరే కథ కంచికి" అంది తాబేలు." అయితే మనం ఇంటికి "అంటూ అక్కడినుండి కదిలింది చీమ.

- అమ్మిన వెంకట అమ్మి రాజు
పేరూరు- ములుగు 94407 08656

## అజారామరాలు...ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

### మార్చి 16... ఉషశ్రీ జయంతి

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ.

పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్దంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు.



ఉషశ్రీ (మార్చి 16, 1928 - సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి)న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి.

జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూతలూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట.

రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు.

రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు.

1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది.

శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు.

ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూతలూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టేషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది.

1979లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు.

దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986-90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు.

రకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి - కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ - కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## అలనాటి ఆకాశవాణి మేటి గాయకురాలు గోపాలరత్నం

### మార్చి 16...శ్రీరంగం గోపాలరత్నం వర్ధంతి



శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు.


శ్రీరంగం గోపాలరత్నం (1939 - మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆల పించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది.

ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచార్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు.

తొలిసారిగా విజయవాడ ఆకాశవాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖు లతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమాలను సమర్పించారు. ఆమె కంఠం నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి. ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమా చార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు. శ్రీ వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉపయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజా దరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది.

మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువ య్యూరులో త్యాగ రాజోత్సవ ములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు.

ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల - తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదు లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణిగా నియమితులయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు

బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు గోదావరి, కృష్ణా జలాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు చేపట్టిందని, మేజర్, మీడియం నీటి ప్రాజెక్టులను నిర్మిస్తూ కృష్ణా, గోదావరి జలాలను




పొలాలకు మళ్లిస్తున్నట్లు తెలిపారు.

23భారీ, 13మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను చేపట్టామని, ముఖ్యంగా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కావడంతో మిగతా ప్రాజెక్టుల పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో అధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని.. అందువల్లే ప్రభుత్వం రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23లక్షల పంపు సెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్ల వెల్లడించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని అన్నారు. వరంగల్‌లో ఏర్పాటు కాబోతున్న మెగా టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం 23 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక విద్యుదుత్పత్తిలో గణనీయమైన ప్రగతి సాధించిందని.. పరిశ్రమలకు పవర్ హాలిడేలను ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక రంగంలో పురోగతి సాధిస్తున్నామని, ప్రతి ఏడాది ఆర్థికాభివృద్ధిరేటు సాధిస్తున్నామన్నారు. ఉమ్మడి ఏపీలో జీఎస్‌డీపీ 4 శాతం మాత్రమే ఉండేదని, ఇది జాతీయ సగటు కంటే 1.9 శాతం తక్కువన్నారు. తెలంగాణ వచ్చాక ఆ పరిస్థితి మారిందన్నారు. గడిచిన మూడేళ్లలో సరాసరి 8.6 శాతం చొప్పున జీఎస్‌డీపీ సాధిస్తున్నామన్నారు. జాతీయ సరాసరి సగటు 7.5 కంటే 1.1 శాతం అధికంగా జీఎస్‌డీపీ సాధించామని, 2016-17లో రాష్ట్ర తలసరి ఆదాయం లక్షా 54 వేలు ఉందని, జాతీయ తలసరి ఆదాయం కేవలం లక్షా 3వేలు ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని, ప్రభుత్వ ప్రణాళికతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందన్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టాం. 35.3 లక్షల మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేశామన్నారు. రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. విజయవంతంగా భూ రికార్డుల ప్రక్షాళన చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ అద్భుతంగా అమలవు తుందని, గొల్ల కురుమలకు 75శాతం సబ్సీడీతో గొర్రెలను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని. టీఎస్ఐపాస్‌తో 15 రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది. ఐటీ హబ్‌లతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం.

పచ్చదనం పెంచేందుకు తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కేసీఆర్ కిట్‌కు మంచి స్పందన లభిస్తుందన్నారు. కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని వేణుగోపాలాచారి తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు ఒక్కటైనా కేంద్రం తీసుకుందా అన్నది చెప్పాలన్నారు.

# తెలంగాణలో ఆకలికేకలు మాయం

### బిఎన్ రెడ్డి స్ఫూర్తితో ముందుకు వెళుతున్నాం

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల

**సూర్యాపేట,మార్చి15 (ప్రజామంటలు):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు బీమిరెడ్డి నర్సింహ రెడ్డి స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో ఆకలి కేకలు మటు మాయమయ్యాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బీఎన్ రెడ్డి శతదినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం దాచారం గ్రామం తుమ్మల పెన్ పహాడ్ ఎక్స్ రోడ్ లో బీ.ఎన్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం దాచారం గ్రామం లో బీ. ఎన్ స్మారక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. తెలంగాణ ను ప్రపంచానికి పరిచయం చేసిన యోధుడు బీ.ఎన్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఆయనకు ప్రత్యేక పుట ఉందని గుర్తు చేశారు. విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మకు ధన్నుగా నిలిచి తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రపంచానికి తెలిసే విధంగా మలుపు తిప్పిన వ్యూహకర్త బీ. ఎన్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి , సూర్యాపేట ప్రాంతాలకు గోదావరి జలాల ను తీసుకు రావాలనే బీ.ఎన్ చిరకాల వాంఛను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారని అన్నారు. బీ.ఎన్ స్ఫూర్తి తో తెలంగాణ లో ఆకలి కేకలు మటుమాయం అన్నారు. ప్రాజెక్టు లకు బీ.ఎన్ పేరు నామకరణం చేసే విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెలుతానని మంత్రి అన్నారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపాగాని వెంకట్ నారాయణ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూర్ యస్ మండల ఎంపీపీ స్వర్ణలత చంద్రారెడ్డి, బీ.ఎన్ కుమారుడు ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం

### మేగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్ (ప్రజామంటలు):** రాష్ట్ర ఎక్సైజ్, క్రీడ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్లో తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కేంద్రంలోని వైస్ జంక్షన్ మెట్రో క్యాష్ అండ్ క్యారీ వెనుక ఉన్న గ్రౌండ్ లో టీఎస్ స్టెప్ (తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏప్రియల్ - 2 న 100 కు పైగా పెద్ద కంపెనీలలో సుమారు 10,000 వేల మందికి పైగా ప్రవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎర్పాటు చేస్తున్న మేగా జాబ్ మేళా పోస్టర్ ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారితో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ - టీఎస్ స్టెప్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 17వ మెగా జాబ్ మేళాను కూకట్ పల్లి నియోజకవర్గ కేంద్రంలో వందకు పైగా కంపెనీలతో 10 వేల మంది ఉద్యోగుల కు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ సహకారంతో భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ యువజన సర్వీసుల శాఖ - టీఎస్ స్టెప్ ల ఆధ్వర్యంలో ఉన్న 9 ఆదునిక శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ ను ఇచ్చి సుమారు 35,000 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను కల్పించామన్నారు. తెలంగాణ



రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్, పరిశ్రమల ఐటి శాఖల మంత్రి కేటీఆర్ గార్ల కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని అతి పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తోపాటు లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి కల్పన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ యువజన సర్వీసుల శాఖ టీఎస్ స్టెప్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వివిధ రంగాలలో యువతీ యువకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలను కల్పిస్తున్నామన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు కల్పనలో భాగంగా ట్రాన్స్ జెండర్ లకు, చెవిటి మరియు మూగ వల్ల కూడా అవకాశం కల్పిస్తున్నామన్నారు. 10 వ తరగతి, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్, డిప్లమా హోల్డర్స్, బి ఫార్మ ,ఎం ఫార్మా ,హోటల్ మేనేజ్మెంట్ ,డ్రైవర్స్ బి ఈ ,బిటెక్ ,ఎంటెక్ ,బి ఏ ,బి ఎస్ సి ,బీకాం, ఎంబీఏ ,ఎంసీఏ, ఎంసీఏస్ ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన వారు ఈ జాబ్ మేళాలో రిజిస్టర్ చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ మెగా జాబ్ మేళా లో హెచ్ ఆర్ కోసం హెల్ప్ లైన్ నెంబర్ 7097655912 , అభ్యర్థుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు 6304250542 , 959903463 నెంబర్లలో మెగా జాబ్ మేళాలో పాల్గొనే వారు సంప్రదించాలని కోరారు రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎండి వేణుగోపాల్ తదతరులు పాల్గొన్నారు.

# 20 నుంచి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

### 20న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తిరుపతి,మార్చి15(ప్రజామంటలు):** తిరుపతి శ్రీ కోదండరామాలయంలో 20 నుంచి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలను అన్ని విభాగాల అధికారులు సమష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మార్చి 20న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రధానంగా మార్చి 22న ఉగాది ఆస్థానం, 24న గరుడ సేవ, 25న హనుమంత వాహనం జరుగుతాయన్నారు. మార్చి 31న శ్రీ సీతారాముల కల్యాణం, మార్చి 30 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు తెప్పోత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నామని వెల్లడిం చారు. ఆలయం వద్ద, వాహన సేవల్లో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల గురించి వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. మెరుగైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి, డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లోకనాథం, శాంతి, ఆలయ అర్చకులు ఆనంద కుమార దీక్షితులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పాత లిక్కర్ పాలసీ

### మరో ఆరు నెలలు పొడిగించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మార్చి15(ప్రజామంటలు):** పాత ఎక్సైజ్ పాలసీని ఢిల్లీ ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. రాబోయే ఆరు నెలల్లో ఐదు డ్రై డేలు కూడా ఉన్నట్లు వెల్లడించింది. ఆరు నెలల్లో ఈ ఐదు మహావీర్ జయంతి, గుడ్ ఫ్రైడే, బుద్ధ పూర్ణిమ, ఈద్-ఉల్-ఫితర్, ఈద్-ఉల్-జుహాలలో లిక్కర్ అమ్మకాన్ని నిషేధించింది. త్వరలో కొత్త పాలసీని సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. 2021-22 ఎక్సైజ్ పాలసీలో మద్యం లైసెన్సుల మంజూరులో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పాత పాలసీని ఢిల్లీ ప్రభుత్వం గత ఏడాది ఆగస్టు 31న రద్దు చేసింది. ఎక్సైజ్ పాలసీ అమలులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై వీకే సక్సేనా సీబీఐ విచారణకు సిఫార్సు చేయడంతో ఢిల్లీ ప్రభుత్వం పాలసీని ఉపసంహరించుకుంది. ఢిల్లీలో లిక్కర్ స్కాంకు సంబంధించి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ ఇన్‌ఛార్జ్ మనీష్ సిసోడియాను ఇటీవల ఈడి అరెస్టు చేసింది. ప్రస్తుతం, ఢిల్లీలో 570 రిటైల్ మద్యం దుకాణాలు, 950 హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్‌లు మద్యం అందించడానికి లైసెన్స్ కలిగి ఉన్నాయి.

# ఢిల్లీ స్కామ్‌ను మించి తెలంగాణ లిక్కర్ స్కామ్

### త్వరలో ఆధారాలతో బయటపెడతాను

### మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ వెల్లడి

**హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు):** ఢిల్లీమద్యం కుంభకోణంపై బీజేపీ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీకి మించి తెలంగాణలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. త్వరలో ఆధారాలతో సహా బయట పెడతామని స్పష్టం చేశారు. ఫారిన్ లిక్కర్ సేల్స్‌లో ఒక వ్యక్తికి వందల కోట్లు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఫారిన్ లిక్కర్ పాలసీకి ఐదేళ్ళ కాలపరిమితి ఇవ్వటానికి కారణమేంటో తేలాలన్నారు. ఫారిన్ లిక్కర్ టెండర్‌కు 24 గంటలే సమయం ఇవ్వటానికి కారణ మేంటని ప్రశ్నించారు. టెండర్‌లో కేవలం ఒక్క అప్లికేషన్ మాత్రమే ఎందుకొచ్చిందని నిలదీశారు. హైదరాబాద్‌లో ఒక వైన్స్‌లో రోజుకు కోటి రూపాయలు సేల్స్ ఉంటోందన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన డిస్కౌంట్ ఒక ప్రైవేట్ వ్యక్తికి వెళ్తోందని తెలిపారు. షాపు పేరు.. వ్యక్తి పేరు త్వరలో బయట పెడతామని మాజీ ఎంపీ వెల్లడించారు. రాజకీయ పార్టీల్లో వ్యక్తుల మధ్య భేదాభిప్రాయాలు సహజమ న్నారు. కాంగ్రెస్ కల్చర్‌ను బీజేపీ దిగుమతి చేసుకుందనేది ప్రచారం మాత్రమే అని తేల్చేశారు. బండి సంజయ్ వ్యక్తి కాదు.. వ్యవస్థ అని.. వ్యక్తి కంటే వ్యవస్థలకే ప్రాధాన్యత ఉంటోందని బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బుచ్చిబాబు విచారణ

### మరోమారు ఇడి ఎదుట హాజరైన కవిత ఆడిటర్

**న్యూఢిల్లీ,మార్చి15(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాం, మనీ లాండరింగ్ కేసులో కవిత మాజీ ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబు ఇడి ఎదుట హాజరయ్యారు. లిక్కర్ వ్యాపారి అరుణ్ పిళ్ళై , గోరంట్ల బుచ్చిబాబు ను కలిపి ఈడీ ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, హోటల్స్‌లో జరిగిన సమావేశాలు, డ్రాఫ్ట్ పాలసీ ముందుగా నిందితులకు రావడం, 100 కోట్ల ముడుపుల వ్యవహారాలు, ఆధారాల ధ్వంసం సహా అనేక అంశాలపై నిందితుల నుంచి ఈడీ సమాధానాలు రాబట్టనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఫిబ్రవరి 28వ తేదీ తిహార్ జైలులో బుచ్చిబాబు నుంచి కీలక సమాచారాన్ని ఈడీ రాబట్టింది. రేపటి కవిత విచారణకు నేటి అరుణ్ పిళ్ళై, బుచ్చిబాబు వాంగ్మూలాలు కీలకం



కానున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత మాజీ ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబును కొద్ది రోజుల క్రితమే సీబీఐ అరెస్టు చేసింది. ఈ కేసులో తెలంగాణ నుంచి అభిషేక్ బోయినపల్లి తర్వాత సీబీఐ అరెస్టు చేసిన రెండో వ్యక్తి బుచ్చిబాబే కావడం గమనార్హం. గతంలో కూడా ఈడీ బుచ్చిబాబును పలుమార్లు ప్రశ్నించిన అనంతరం సీబీఐ ప్రత్యేక కోర్టు ముందు ప్రవేశపెట్టారు. కోర్టు ఆయనకు కస్టడీ విధించింది. పంజాబ్‌కు చెందిన వ్యాపారవేత్త గౌతమ్ మల్హోత్రాను కూడా ఢిల్లీ మద్యం కేసులో ఈడీ బుధవారం అరెస్టు చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ విధానం రూపకల్పన, అమలులో బుచ్చిబాబు కీలక పాత్ర పోషించారని, దాని వల్ల హైదరాబాద్‌కు చెందిన హోల్ సేల్, రిటైల్ లైసెన్సీలకు, వారి ద్వారా ప్రయోజనం పొందిన వారికి అక్రమ లాభాలు సమకూరాయని సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కవిత జాగృతి సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచీ ఆమె ఆడిటర్‌గా ఉన్న బుచ్చిబాబు.. మంత్రి కేటీఆర్‌కు, ఆయన సన్నిహిత నేతలకు కూడా ఆడిటర్‌గా పనిచేశారు. కాగా, హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి, సౌత్ గ్రూప్‌లో కవిత, శరత్ చంద్రారెడ్డిలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అరుణ్ రామచంద్ర పిళ్లై సీబీఐకి అప్రూవర్‌గా మారే అవకాశాలున్నాయని, ఆయన సీబీఐ, ఈడీకి కీలక వివరాలు అందించారని సమాచారం.

# నిరంతర విద్యుత్ ఘనత సిఎం కెసిఆర్‌దే

### సంక్షేమానికి కేరాఫ్ బిఆర్ఎస్ : ఎర్రబెల్లి

**జనగామ,మార్చి14(ప్రజామంటలు):** తెలంగాణలో నిరంతరంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోంది సిఎం కెసిఆర్ మాత్రమేనని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సంక్షేమ కార్యక్రమా లను, రైతు కార్యక్రమాలను అమలు చేస్తున్నది కూడా తెలంగాణ ప్రభుత్వం మాత్రమే నన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రైతులకు ఎకరానికి రూ.10వేల పెట్టుబడి, సీఎం కేసీఆర్‌ది ప్రజలందరికీ పారదర్శకంగా నిలిచే రామరాజ్య పాలన అని అన్నారు. రైతులు ఏవిధంగా మరణించినా రూ, 5 లక్షల బీమా అందిస్తోంది కేసీఆరే నన్నారు. రైతులకు రూ. లక్ష లోపు రుణాలను మాఫీ చేశామన్నారు. మిషన్ కాకతీయలో చెరువులను అభివృద్ధి పరచారన్నారు. చెరువులకు నీళ్లు కావాల్నా.. రైతుబీమా కావాలన్నా.. కెసిఆర్ కారణమని తెలిసిపోయిందన్నారు. ఎంపి ఎన్నికల్లో 16సీట్లు గెలవడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఓవైపు సంక్షమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధిలోనూ అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలుపుతున్నారన్నారు. ఇకపోతే అన్ని వర్గాల వారికి చేయూత నందిస్తున్న సీఎం కేసీఆర్ అన్ని కులస్తుల ఆత్మగౌరవం పెంచారని అన్నారు. దేశంలోనే అభివృద్ధి పరంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపి ఉత్తమ సీఎంగా గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వృద్ధులకు వెయ్యి, వికలాంగులకు రూ.1500 పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఇలా రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని



అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంద న్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రె లు పంపిణీ చేశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడుకుంటున్న టీడీపీతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకొని గత అసెంబ్లీ ప్రజలను మోసం చేయబోయినా ప్రజలు తిరస్కరిం చారని అన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీ ఇవ్వకున్నా గిరిజన తండాలను గ్రామా పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి బంగారు తెలంగాణ సాధన కోసం కృషి చేశారన్నారు.

# పరమత సహనంతోనే శాంతి సాధ్యం

### పీస్ కమిటీ సమావేశంలో మంత్రి గంగుల

**కరీంనగర్,మార్చి15(ప్రజామంటలు):** ఎక్కడ శాంతి ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని, అందరం కలిసి మెలిసి ఉన్నాం కాబట్టి కరీంనగర్ను గొప్ప నగరంగా అభివృద్ధి చేయగలిగాం అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకొని మత సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. మతాన్ని కొందరు రాజకీయాలకు వాడుకుంటారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలనీ, పిల్లల మనసుల్లో మతాల పేరిట విషం నింపకుండ కలిసి మెలిసి ఉండడం నేర్పించాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .కరీంనగర్‌కు ఎంతో ఘన చరిత్ర ఉందని, ఒకప్పటి నగరానికి ఇప్పుడు తేడా గమనించాలన్నారు. వేల కోట్ల రూపాయలతో అద్భుత నగరంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి చూసి నేడు నగరానికి సినీ ఇండస్ట్రీ తమ పెద్ద పెద్ద కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. నగరంలో శాంతి భద్రతలు బాగున్నాయి కాబట్టే పర్యాటకంగా హైదరాబాద్ తరవాత కరీంనగర్ అభివృద్ధి చెందిందని అన్నారు. అందరం కలిసి మెలిసి ఉన్నాం కాబట్టి అభివృద్ధి సాధ్యం అయిందని, సేఫ్ సిటీగా కరీంనగర్ ఖ్యాతిగాంచేలా అన్ని మతాలు కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అన్ని మతాలను ప్రేమించే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలో అన్ని కులాలు మతాలు తమ పండగలను సమానంగా జరుపుకోవాలని క్రిస్మస్, రంజాన్, దసరా పండగలకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే నెలలో పవిత్ర రంజాన్ మాసంలో మీరు కోరుకున్న ఫలాలు దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సమయంలో



మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పనులు చేయాలని, తాగునీరు ఉండేలా చూడాలని, నల్లా నీరు సమయానుసారం సరఫరా చేయాలని, వీధిదీపాలు వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నైట్ మార్కెట్లు, ఫ్రూట్, వెజిటేబుల్ మార్కెట్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కర్ణన్, సీపీ సుబ్బరాయుడు అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్ శ్యామ్ ప్రసాద్ లాల్, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, మేయర్ సునీల్ రావు, పోలీస్, రెవెన్యూ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎదురుదెబ్బ

### విచారణపై స్టేకు సుప్రీం నిరాకరణ

### నేడు ఇడి ముందు హాజరు కానున్న కవిత

**న్యూఢిల్లీ,మార్చి15(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో భాగంగా ఈడీ నోటీసులపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్సీ కవిత ఎదురుదెబ్బ తగిలింది. విచారణపై తాత్కాలిక స్టే ఇవ్వాలని ఆమె పిటిషన్ వేయగా.. కోర్టు ఆ పిటిషన్ ను తోసిపుచ్చింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో ఆమె మార్చి 16న గురువారం విచారణకు హాజరుకానున్నారు. ఇక కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు ఈడీ విచారణకు హాజరు కాగా.. రామచంద్ర పిళ్ళై కస్టడీ 16తో ముగియనుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ ముందు గురువారం విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఆమె ఇప్పటికే ఢిల్లీకి వెళ్లారు. అయితే ఈడీ విచారణకు ముందే ఆమె ఓ ట్విస్ట్ ఇచ్చారు. ఈడీ నోటీసులపై సుప్రీంకోర్టును కవిత ఆశ్రయించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి మహిళను విచారణకు పిలవవచ్చా అనే అంశంపై సుప్రీం కోర్టులో ఆమె పిటిషన్ దాఖలు చేశారు. ఒక మహిళను ఈడీ విచారణకు పిలుస్తోందని ఇది పూర్తిగా చట్టానికి విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత తరుపు లాయర్ వివరించారు. ఈ కేసులో కవితకు చుక్కెదురైంది. మధ్యంతర రిలీఫ్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు ధర్మాసనం మార్చి 24కు వాయిదా వేసింది. దీంతో రేపు ఈడీ విచారణకు కవిత హాజరు కానున్నారు. ఎమ్మెల్సీ కవిత ఢిల్లీకి వెళ్లడానికి ఒకరోజు ముందు అంటే నిన్న ఆమె కొండగట్టు అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. వేకువజామున 5 గంటలకు ఆలయానికి వచ్చి స్వామి సన్నిధిలో దాదాపు గంట సేపు



గడిపారు. వ్యక్తిగత సహాయ సిబ్బంది, గన్‌మన్‌లతో మాత్రమే కవిత గుడికి వచ్చారు. గురువారం ఈడీ విచారణ ఉన్న నేపథ్యంలో ఆమె అంజన్నను దర్శించుకోవడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. కాగా, మహిళా రిజర్వేషన్ బిల్లుపై కవిత నేతృత్వంలో బుధవారం సాయంత్రం ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది.దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈ నెల 11న తొలిసారిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ విచారించింది. నాటి ఉదయం 11 గంటలకు ప్రారంభమైన క్వశ్చన్ అవర్ రాత్రి 8 గంటల వరకూ జరిగింది. మొత్తం 9 గంటలపాటు కవితను ఈడీ అధికారులు విచారించారు. అయితే నిజానికి సాయంత్రం 5.30 గంటలకే విచారణ ముగియాల్సి ఉండగా.. అనూహ్యంగా అధికారులు ఆ సమయాన్ని పెంచారు. రూల్ ప్రకారం మహిళలను సాయంత్రం 6 వరకూ మాత్రమే విచారించాల్సి ఉన్నా, సమయం దాటినా కవితను ఈడీ బయటకు పంపలేదు. ఈడీ వైఖరితో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో పడ్డాయి. అయితే.. కవిత బయటికి రాగానే.. బీఆర్ఎస్ శ్రేణులు హ్యాపీగా ఫీలయ్యి ఈలలు, కేకలు, నినాదాలతో హోరెత్తించాయి.

# మహారాష్ట్ర అభివృద్ధిపై బిజెపి డాంబికాలు

### బిజెపి పాలనలో దేశం ఖూనీ అవుతోంది

### మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే విమర్శలు

**ముంబై, మార్చి15 (ప్రజామంటలు):** నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే మరోసారి విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అభివృద్ధి గురించి బీజేపీ నేతలు గొప్పలు చెప్పడంపై ఆయన మండిపడ్డారు. మహారాష్ట్రను తీర్చిదిద్దింది ప్రధాని మోదీ కాదని, ఛత్రపతి శివాజీ మహరాజ్ అని వ్యాఖ్యానించారు. బీజేపీ హయాంలో



దేశంలో ప్రజాస్వామ్యం కూనీ అవుతున్నదని ఉద్ధవ్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సిన నాలుగు స్తంభాల్లో ఇప్పటికే మూడు స్తంభాలు కూలిపోయాయని.. కేవలం న్యాయవ్యవస్థ, సుప్రీంకోర్టు మీద మాత్రమే ఆశలు ఉన్నాయని చెప్పారు. ఇక మీడియా అయితే తన చేతుల్లో కలానికి బదులుగా కమలం పువ్వును పట్టుకుందని ఎద్దేవా చేశారు. బీజేపీ రథయాత్ర చేపట్టినప్పుడు ఆ పార్టీకి కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని, అద్వానీ ఆ పార్టీ ప్రధాన నాయకుడని ఉద్ధవ్ థాకరే గతాన్ని గుర్తుచేశారు. అప్పుడు బీజేపీ రథయాత్రకు తాము మద్దతు నిలిచామన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చినప్పుడు మాత్రం బీజేపీ లౌకికత్వం పేరుతో అద్వానీని విమర్శించిన జయలలిత, ఇతర పార్టీల మద్దతు తీసుకుందని విమర్శించారు. ఆవిధంగా లౌకిక శక్తులతో కలిసి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాని అయ్యారని ఉద్ధవ్ నొక్కి చెప్పారు. అలాంటప్పుడు హిందూయిజాన్ని ఎవరు వదిలేసి నట్లని.. బీజేపీయా, శివసేననా..? అని ప్రశ్నించారు.

# నిరుద్యోగులను మోసం చేసిన వారిని వదిలేస్తారా?

### ఆందోళన చేసిన వారిపై వేధింపు కేసులు పెడితే ఎలా

### బిజెవైఎం కార్యకర్తలపై కేసులు సరికాదన్న బండి

**హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎదుట ఆందోళన చేసిన బీజేవైఎం కార్యకర్తలపై నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టి అరెస్ట్ చేయడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్



కుమార్ తీవ్రంగా ఖండించారు. నిరు ద్యోగుల జీవితాలతో చెలగాటమాడు తున్న వాళ్లను వదిలేసి న్యాయం కోసం పోరాడుతున్న బీజేవైఎం కార్యకర్తలను అరెస్ట్ చేయడమేంటని ప్రశ్నించారు. అరెస్టులు, జైళ్లు బీజేపీ కార్యకర్తలకు కొత్తకాదని స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల పక్షాన ఎంతకైనా పోరాడతామని ఉద్ఘాటిం చారు. ఈ మేరకు బుధవారం ఉదయం బండి సంజయ్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ప్రశ్నా పత్రాల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రమాదంలో పడ్డాయని, అందుకు కారకులైన వారిని వదిలేసి పోరాడుతున్న వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటని మండి పడ్డారు. తక్షణమే అరెస్ట్ చేసిన బీజేవైఎం బేషరతుగా కార్యకర్తలందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని బీజేపీ నేత హెచ్చరించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. సిట్‌కు అప్పగించిన కేసులన్నీ నీరుగారిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నయీం కేసు, డ్రగ్స్ కేసు, డేటా చోరీ సహా సిట్‌కు అప్పగించిన కేసులన్నీ నీరుగారిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును కూడా రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు యత్నిస్తోందని, అందులో భాగంగానే సిట్‌కు అప్పగిం చారని ధ్వజమెత్తారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు

### హాజరైన మంత్రి ఎర్రబెల్లి తదితరులు

**హైదరాబాద్,మార్చి15(ప్రజామంటలు):** మాజీ మంత్రి, సీబీఐ మాజీ డైరెక్టర్ విజయ రామారావు అంత్యక్రియలు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో ముగిసాయి. అంత్యక్రియ లకు ముందు గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు విజయరామారావు పార్థివ దేహం వద్ద పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. విజయ రామారావు ఆత్మకు సద్గతులు కలగాలని కోరుతూ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా విజయరామారావుతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విజయ రామారావు నిజాయితీగల అధికారని, మంచి పరిపాలన దక్షుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, దైవజ్ఞ శర్మ, వారి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో
# న్యాయ విచారణ జరిపించాలి



**జనగామ మార్చి 15 (ప్రజామంటలు):** టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, హ్యాకింగ్ కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ అన్నారు. బుధవారం జనగామలో ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో అన్ని రకాల పోటీ పరీక్షలు నిర్వహించే టీఎస్ పీఎస్సీ సర్వర్లు హ్యాక్ చేసి ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం ద్వారా తెలంగాణ నిరుద్యోగ సమాజం తమ భవితవ్యంపై విస్తుపోతున్నారనీ, చదివినా ఉద్యోగాలు రావన్న అభద్రతా భావం ఏర్పడుతుందన్నారు. ఈ మొత్తం ఉదంతంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. ఈ సంఘటనకు భాద్యత వహిస్తూ టీఎస్ పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ
# అబాద్ ఆధ్వర్యంలో కళ్ళ జత సేకరణ

**జనగామ మార్చి 15 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అబాద్ అధ్వర్యంలో బుధవారం జనగామ గుండ్లగడ్డ వాసి సముద్రాల మనెమ్మ (85) అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు సాంబయ్య అంగీకారంతో కళ్ళ




జతను సేకరించారు. ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్, హైద్రాబాద్ కు పంపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రీజియన్ ఛైర్మెన్ డాక్టర్ లయన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.... ఇప్పటి వరకు దాదాపు 358 కళ్ళ జతను సేకరించామన్నారు. జనగామ జిల్లాలో ఎవరైనా చనిపోతే 8 గంటల లోపల మాకు తెలిపితే కళ్ళ జతను సేకరిస్తామని, ఊరికే మట్టి పాలు కాకుండా చేయ్యాలని, వీరి ఒక్కరి ద్వారా ఇద్దరికీ చూపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమములో అధ్యక్షుడు కుతటీ ఉప్పలయ్య, డిజిఎల్ఓ డిజిఎల్ ఒ. కృష్ణ జీవన్ బజాజ్, కార్యదర్శి చుదురాల బాబు, బుద్ధ రమేష్, బచ్చు రమేష్ , రేణుకుంట్ల కృష్ణ, గాంధీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాజుకుమార్‌కు సన్మానం

**జగిత్యాల మార్చి 15 (ప్రజామంటలు):** కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర కుమ్మర శాలివాహన జర్నలిస్టల ఫోరమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన జగిత్యాల సీనియర్ పాత్రికేయుడు కోరేపు రాజు కుమారు ను



శాలువా, బొకేతో ఘనంగా సత్కరించిన జర్నలిస్ట్ మిత్రులు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భవిష్యత్తు లో పాత్రికేయ వృత్తికి మరిన్ని సేవలు అందించి ముందుకు వెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, యెన్నం కిషన్ రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి, పిప్పరి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న
# లారీని పట్టుకున్న రూరల్ ఎస్ఐ అనిల్

**జగిత్యాల మార్చి 15 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మం. తిప్పన్నపేట గ్రామ శివారులో రవాణా శాఖ వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో అక్రమంగా ఓ లారీలో



తరలిస్తున్న 29 గోవులను గుర్తించిన రూరల్ ఎస్.ఐ. అనిల్ వాటిని తాటిపల్లి సురభి గోశాలకు తరలించారు. నాగ్ పూర్ కు చెందిన లారీ డ్రైవర్ మహబూబ్ ఖాన్ పై కేసు నమోదు చేసిన రూరల్ ఎస్ఐ అనీల్.




భీమదేవరపల్లి మండలం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తాడూరి చిరంజీవి అధ్యక్షతన దాదాసాహెబ్ కాన్సిరాం 89 వ జయంతి ఉత్సవాలను నిర్వహించగా పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్, నాయకులు బుసమళ్ళ రాజు, సీనియర్ నాయకులు తుముల స్వామి, పుల్లా రామ్ కుమార్

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వొడితల

**ఎల్కతుర్తి మార్చి 15 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్, ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు గొప్ప వరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు గౌరవ ముఖ్యమంత్రి గారు పేదల పక్షపాతి అని అన్నారు కళ్యాణ లక్ష్మి 33 చెక్కులు 3303828 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ , 18. చెక్కులు 6.17.500 ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షతన నిర్వహించగా హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీన హుస్నాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విచ్చేయుచున్న సందర్భంగా ఎల్కతుర్తి మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా తెలిపారు అనంతరం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు అంబాల రాహుల్ కు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు తంగెళ్ల ప్రవీణ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ జాగృతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, కార్యదర్శి జడ్సన్ బీసీ సెల్ అధ్యక్షులు చెవుల తిరుపతి, ఎస్సీ సెల్



అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ ప్రతాప్ రెడ్డి, కంరోద్దీన్, రాజేశ్వర్ రావు, భద్రయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి సమ్మయ్య శివాజీ వెంకన్న దేవేందర్ రావు, వెంకటేష్ యాదవ్, రాజు యూత్ నాయకులు కమలాకర్ స్వామి, నరేష్, అనిల్, కార్తీక్, శివ, మహిపాల్ రెడ్డి, రాజ్ కుమార్, సాంబరాజు, కృష్ణ, సాయి, ప్రవీణ్, లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య సామర్థ్యం పెంపుకు స్కిల్ ల్యాబ్

- **ఉస్మానియా మెడికల్ కాలేజీలో స్కిల్ ల్యాబ్ ప్రారంభం**
- **డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి**

**సికింద్రాబాద్ మార్చి 15 (ప్రజామంటలు):** వైద్య నైపుణ్యాలను మరింత మెరుగ్గా పెంపొందించుకునేందుకు గాను స్కిల్ ల్యాబ్ లు ఎంతో దోహదపడుతాయని, స్కిల్ ల్యాబ్ ఒక విలువైన వేదిక అని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డీఎంఈ) డా. కె. రమేశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ లో ఏర్పాటు చేసిన స్కిల్ ల్యాబ్ ను డీఎంఈ డా.కె.రమేశ్ రెడ్డి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పి. శశికళ రెడ్డి లు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎంఈ డా.రమేశ్ రెడ్డి మాట్లాడుతూ.... స్కిల్ ల్యాబ్ కు నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ కింద ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమన్ రీసెర్చ్ నిధులను సమకూర్చిందన్నారు. ఈ కేంద్రం ప్రతి ఏడాది దాదాపు 500 మంది వరకు అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు , వందల మంది పారామెడికల్ టెక్నీషియన్ లకు వృత్తి శిక్షణ అవసరాలను తీరుస్తుందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా.పి.శశికళ రెడ్డి మాట్లాడుతూ.... ట్రామా మేనేజ్ మెంట్ బేసిక్ లైఫ్ సపోర్ట్, పీడియాట్రిక్ ఎమర్జెన్సీ, అబ్ స్టెట్రిక్స్ ఎమర్జెన్సీ , అక్యూట్ కార్డియాక్ మేనేజ్ మెంట్ వంటి విధానపరమైన వైద్య నైపుణ్యాలను అభ్యసించడానికి వైద్య నిపుణులకు ఈ ల్యాబ్ ఒక వరంగా మారనుందన్నారు. వైద్య విద్యార్థులు ఇప్పుడు మరింత ఎక్కువ సామర్థ్యంతో , నైపుణ్యంతో సర్జికల్, కార్డియాక్ , ప్రసూతి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించ గలుగుతారని




అన్నారు. ట్రైనింగ్ పొందుతున్న వారికి ఈ కేంద్రం నుంచి జాతీయ గుర్తింపు శిక్షణ సర్టిఫికెట్ లను అందచేస్తామన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రతి భారతీయ వైద్య గ్రాడ్యుయేట్ కు తప్పనిసరని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మేడోజు, స్కిల్ ల్యాబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ పాండునాయక్ , ఎంపీహెచ్ఈవో వేణుగోపాల్ గౌడ్ , మెడికల్ కాలేజీ సిబ్బంది, మెడిసన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్తువును ఎంపిక చేసుకోవడం
# వినియోగదారుడి ప్రాథమిక హక్కు

**జనగామ మార్చి 15 (ప్రజామంటలు):** నాణ్యమైన వస్తువును ఎంపిక చేసుకోవడం వినియోగదారుడి ప్రాథమిక హక్కు అని జనగామ జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య అన్నారు. బుధవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని క్లీన్ ఎనర్జీ ట్రాన్సేషన్ ద్వారా వినియోగదారులను శక్తివంతం చేయడం) అనే అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ, వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, సమాజంలో నాణ్యమైన వస్తువును ఎంపిక చేసుకోవడంలో ప్రతి పౌరునికి హక్కు ఉందని అన్నారు. ప్రకృతిని సరియైన పద్ధతిలో వినియోగించుకోవాలని అన్నారు, వినియోగదారులు ప్రస్తుత ఆహార అలవాట్లను మార్చుకొని సహజ సిద్ధమైన వనరుల ద్వారా లభించే వస్తువులను వినియోగించుకుంటే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. సమాజంలో ప్రతి పౌరుడికి భద్రతా హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, విజ్ఞప్తి చేసుకునే హక్కు, పరిష్కారం పొందే హక్కు, విద్యను పొందే హక్కు, ఇలా వివిధ కోణాల్లో ప్రాథమిక హక్కులుగా ఉన్నాయని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులను ఉద్దేశించి వినియోగదారుల హక్కుల గురించి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వినియోగదారుల కార్యకర్త సాధిక్ అలీ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామ్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా సివిల్ సప్లై అధికారిని ఏం.రోజా రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




డాక్టర్ మహేందర్, మున్సిపల్ కమిషనర్ రజిత, డీఎం సివిల్ సప్లై ఎం సంధ్యారాణి, వెల్ఫేర్ అధికారిని జయంతి, డిఏఓ వినోద్ కుమార్, డిఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న సిపిఓ ఇస్మాయిల్, ఏడి సర్వే ల్యాండ్ కొండల్ రెడ్డి, తదితర జిల్లా అధికారులు విద్యార్థిని,విద్యార్థులు వినియోగదారుల హక్కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

**జగిత్యాల మార్చి 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కరీంనగర్ రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగ నాయకులు మాట్లాడుతూ.... ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నాయకుల పిలుపుమేరకు ఈ ధర్నా రాస్తారోకో చేపట్టామని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని 1995 నుండి వేతనం పెన్షన్ 7500, గాని 9000 వరకు సుప్రీంకోర్టు ఆదేశాలు పెంచుమని ఇచ్చినప్పటికీ కూడా ప్రతి ప్రభుత్వాలు 18 సంవత్సరాల నుండి పెంచిన పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగ రాష్ట్ర నాయకులు టి.



గంగాధర్, కమటాల రవీందర్, ఏ. సత్తయ్య, రాజేశం, మహమ్మద్ అలీ, రాజయ్య, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ సంఘ
# రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దానవేణి శ్రీనివాస్



**కోరట్ల మార్చి 15 (ప్రజామంటలు):** విద్యా వేత్తగా మరియు ముదిరాజ్ సంఘం లో చేసిన సేవలను గుర్తించి తెలంగాణా రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షునిగా కోరట్ల పట్టణానికి చెందిన దానవేణి శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని రాష్ట్ర ముదిరాజ్ సంఘ అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరట్ల ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్‌లో
# కేరళ హై స్కూల్ విద్యార్థి

**వేములవాడ మార్చి 15 (ప్రజామంటలు):** ఒకినవా స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో కోరట్ల పట్టణం లోని కేరళ హై స్కూల్ విద్యార్థి చరణ్ కటాస్ మరియు స్పారింగ్ విభాగంలో గోల్డ్, బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ.... విద్యార్థుల ఆత్మ రక్షణకు కరాటే ఉపయోగ పడుతుందని ఆడ పిల్లలు కూడా ఈ విద్యను నేర్చుకొని తమను తాము రక్షించుకోవాలని పేర్కొన్నారు. దీనివల్ల శారీరక, మానసిక దృఢత్వం మరియు శరీర ఆరోగ్యం మంచి సృజనా శక్తి పెంపొందుతుందని అన్నారు. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సెలిన్ భారీ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగులకు యశోద హాస్పిటల్స్
# వారి ఉచిత వైద్య పరీక్షలు

**జగిత్యాల మార్చి 15 (ప్రజామంటలు):** విద్యుత్ ప్రగతి భవన్, జగిత్యాలలో యశోద హాస్పిటల్, హైదరాబాద్ వారి సౌజన్యంతో 165 మంది విద్యుత్ సిబ్బందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేశారు. డైయబెటిస్, బిపి, ఈసిజి, 2డి ఎకో పరీక్షలు ముఖ్యంగా చేశారు. 24 గంటలు విధి నిర్వహణ లో పాల్గొంటున్న విద్యుత్ ఉద్యోగులకు చక్కని ఆరోగ్యముతో విధులు సక్రమముగా నిర్వహించాలని, వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తూ ఎన్ పిడిసిఎల్ సంస్థ కు మంచి పేరు తేవాలని మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్ఈ – జి. సత్యనారాయణ, టిఎస్ఎన్పిడిసిఎల్. ఈ



కార్యక్రమంలో యశోద హాస్పిటల్ కు చెందిన 3 డాక్టర్లు శ్రీకృష్ణ, ఎం.డి. కార్డియాలోజిస్ట్, గోపినాథ్, డి.ఎం.ఓ. జీజోలే, డి.ఎం.ఓ. వినయ్ కుమార్, మేనేజర్ తో పాటు, జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు బి. మహేంద్రనాథ్ ఎం.డి., జనరల్ మెడిసిన్, సాయినాథ్ హాస్పిటల్, జి. మదన్ మోహన్ ఈఎన్టి సర్జన్, జి. మహేశ్వర్, డెంటల్ సర్జన్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,
# సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

**సైదాపూర్ మార్చి 15 (ప్రజా మంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో 109 మందికి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, చెక్కులు 16 మందికి సీఎంఆర్ ఎఫ్, చెక్కులను హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా



ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ఒక మేనమామ వలే ఆడపిల్లల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపాలరావు, ఎంపీపీ సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సోమరపు రాజయ్య, బిఆర్ఎస్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చంద్రశ్రీనివాస్, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, ఇన్చార్జి తాహసిల్దార్ మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో బీసీ వాటాతో కూడిన
# మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి

**జగిత్యాల మార్చి 15 (ప్రజామంటలు):** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమవేశాల్లో బీసీ ల వాట స్పష్టంగా పొందు పరుస్తు మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ మాట్లాడుతూ....... కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈరోజు జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నో బిల్లు ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును పెట్టడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు. బీసీ కోటను స్పష్టం చేస్తూ మహిళా బిల్లు ప్రవేశపెట్టటం వలన చట్ట సభల్లో మహిళలు ముఖ్యంగా బీసీ మహిళల ప్రాతినిత్యం పెరుగి మహిళలు రాజకీయంగా ఎదుగుతారు అని అన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ లో మహిళా ప్రతినిత్యం 15 శాతం అలాగే రాష్ట్ర అసెంబ్లీలో 4 శాతం మాత్రమే ఉన్నదని ఇది మహిళలపై వివక్షకు నిదర్శనం అని తెలిపారు. కావున అన్ని రాజకీయ పార్టీలు మహిళా బిల్లుకు మద్దతు తెలిపి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ సత్యనారాయణ, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహిళ గాజోజు రాధ, విజయలక్ష్మి, ఇనుగుర్తి సరిత, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ 2023 ఫలితాలల్లో మెరిసిన ఏచీవర్స్ క్యాంపస్ స్టూడెంట్స్

**సికింద్రాబాద్ మార్చి 15 (ప్రజామంటలు):** నీట్ పీజీ – 2023 ఫలితాల్లో హైదరాబాద్ పద్మారావునగర్ లోని డా. భాటియా మెడికల్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ విద్యార్థిని ఆశ్రిత 657 మార్కులతో ఆలిండియా ర్యాంకు 291 సాధించగా, జీషన్ అహ్మద్ 657 మార్కులతో 284వ ర్యాంకు సాధించినట్లు ఆచివర్స్ క్యాంపస్ నిర్వాహకులు తెలిపారు. ఒకే ఆచివర్స్ క్యాంపస్ నుంచి 600 పైగా ర్యాంకులతో విద్యార్థులు పీజీ సీట్లు సాధించారు.



నీట్ పీజీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులే లక్ష్యంగా బెస్ట్ ఫ్యాకల్టీ రెగ్యులర్ ఎగ్జామ్స్, బెస్ట్ ఎన్విరాన్మెంట్ అందిచండం తమ ఆచీవర్స్ క్యాంపస్ ప్రత్యేకత అని నిర్వాహకులు తెలిపారు.ఎంతో మంది విద్యార్థులను రాంకర్లుగా తీర్చిదిద్ది వారి సపోర్ట్ తో భారత దేశంలోనే అత్యుత్తమ క్యాంపస్ గా నిలిచిందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆచీవర్స్ క్యాంపస్ డైరెక్టర్స్ డా.సాయి ఇంద్రసేనా, డా.సురేంద్రనాథ్ రెడ్డి లు తెలిపారు. నీట్ పీజీ లో మంచి ర్యాంక్ వచ్చాక దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా సీటు సాధించే అవకాశం ఉందని, 50 శాతం ఆల్ ఇండియా కోటాలో రెండుతెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఎక్కువ సీట్లు తీసుకుంటున్నారన్నారు. ఈ క్యాంపస్ ఫలితాలతో దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్శిస్తుందని, దేశం నలుమూలాల నుంచి హైదరాబాద్ కు స్టూడెంట్స్ వస్తున్నారని వారు పేర్కొన్నారు.

## రాం సాగర్ హైస్కూల్‌లో 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**కొడిమ్యాల మార్చి 15 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం రాం సాగర్ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల యందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయనైనది . ఇట్టి సమావేశంలో రాంసాగర్ సర్పంచ్



నీలగిరి మాధవి గంగారావు, హిమ్మత్ రావుపేట సర్పంచ్ పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్ట పడి చదివి 10 జిపిఏ సాధించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి. ఎస్ఎంసి చేర్మన్ లైసెట్టి సుజాత కాంప్లెక్స్ హెచ్ఎం సాయిని అయిలయ్య పిఎస్ హెచ్ఎం. ఎం. ప్రవీణ్ , హెచ్ఎం తెదల ఆంజయ్య, బొమ్మ సురేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోటార్ల ద్వారా నీటిని తోడవద్దని ఎమ్మార్వోకు వినతి పత్రం


**హుస్నాబాద్ 14 మార్చి (ప్రజామంటలు:** హుస్నాబాద్ మండలంలోని మదద ఊర చెరువు నుండి మోటార్లతో అక్రమంగా నీటిని తరలిస్తున్న వారిపై కఠిన




చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో కు మదద మత్స్య కార్మికులు వినతి పత్రం అంద చేశారు. అక్రమంగా నీటిని మోటార్ల ద్వారా బయటకు తీయడం వల్ల చెరువులో ఉన్న చేప పిల్లలు చనిపోయి మత్స్య కార్మికుల జీవితాలు దుర్భరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెండేల ఐలయ్య, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రావు

**భీమదేవరపల్లి మార్చి 15 (ప్రజామంటలు):** జమ్మికుంటలో బుధవారం జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి



మండలానికి చెందిన న్యూ మోడల్ స్కూల్ డైరెక్టర్ చెప్యాల గోపాల్ రెడ్డి కుమారుడు ప్రణీత్ – వైష్ణవి ల వివాహము జమ్మికుంట శంకర నందన గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, సిద్దిపేట జిల్లా ట్రెజరర్ నారాయణరెడ్డి, హుస్నాబాద్ ట్రస్మా నాయకులు రాజేందర్, శైలేందర్, శ్రీధర్ రెడ్డి హుజురాబాద్ నాయకులు రాజ్ కుమార్, విజయపాల్ రెడ్డి జమ్మికుంట రమణ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'తారా టిన్నర్ కెమికల్ కంపెనీ' పనులను నిలిపివేయాలి

- జిల్లా కలెక్టర్‌కు ఖిలాషాపురం గ్రామస్తులు వినతిపత్రం

**జనగామ మార్చి 15 (ప్రజామంటలు):** జనగామ రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న 'తారా టిన్నర్ కెమికల్ కంపెనీ' పనులను నిలిపివేయాలని జనగామ జిల్లా కలెక్టర్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం లోని వివరాలు ఇలా ఉన్నాయి. ఖిలాషాపూర్ గ్రామంలో 2017లో తారా టిన్నర్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ నుంచి వచ్చే రసాయన వాయువుల వల్ల పెద్ద ఎత్తున గాలి కాలుష్యం అవుతుంది. కంపెనీ వ్యర్థాలను ఇష్టారీతిన గుంత తీసి భూమిలో వదిలేయడం వల్ల చుట్టు పక్కల అరకిలో మీటరు మేర భూగర్భజలాలు సైతం కలుషితమై తాగడానికి పనికి రాకుండా మారిపోయాయి. కలుషితమైన నీటిని పంటలకు అందించడం వల్ల పంటల్లో ఎదుగుదల లోపించింది. కంపెనీ నుంచి విడుదలయ్యే రసాయన వాయువుల వల్ల ప్రజలకు శ్వాసకోశ సమస్యలతో పాటు తలనొప్పి, జ్వరం, దురద, ఒళు నొప్పుల వంటి ఆరోగ్య సమస్యలు ఎదురయ్యాయి. ఈ కంపెనీని తరలించాలని గతంలో చాలా సార్లు ఆందోళన చేసినప్పటికీ అప్పట్లో అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో 2020 జనవరి 31న ప్రమాదవశాత్తు తారా టిన్నర్ కంపెనీ దగ్ధమైంది. కంపెనీ రియాక్టర్ ఛార్జ్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్దాలతో మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించాయి. ఆ సమయంలో ప్రమాద ఘటనకు పక్కనే ఉన్న కేజీబీవీ బాలికల విద్యాలయంలోని 150 మంది విద్యార్థినులతో పాటు గ్రామస్థులు సైతం అస్వస్థతకు గురయ్యారు. ప్రమాద స్థలాన్ని సందర్శించడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేజీబీవీ విద్యార్థినులను అప్పటి కలెక్టర్ వినయ కృష్ణారెడ్డి పరామర్శించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న టిన్నర్ కంపెనీని సీజ్ చేయాలని ఆదేశించారు. కాగా.. మూడేళ్ల తర్వాత కంపెనీ ప్రతినిధులు తిరిగి పనులను ప్రారంభిస్తున్నారు. ఈ విషయంపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించగా గ్రామస్థులను భయభ్రాంతులకు



గురి చేస్తున్నారు. టిన్నర్ కంపెనీ ఏర్పాటును నిలిపివేసేలా తమరు ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రంలో కోరారు. కలెక్టర్ కు అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపిటిసి అల్లిబిల్లి కృష్ణ,ఉడుత రవి, యూత్ నాయకులు యామంకి సుధాకర్, పెంతల మైపాల్, అల్లపు నర్సయ్య, గాదె నర్సింగరావు, బాల్నే రవి, అవుదుడ్డి మహేష్, బాల్నే సురేష్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**జగిత్యాల మార్చి 15 (ప్రజామంటలు):** జిల్లాలో 29 కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో 9 పరీక్షా కేంద్రాలు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ బాయ్స్ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలతో పాటుగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలు సూపరింటెండెంట్ లకు సూచనలు చేశారు. సిబ్బంది అందరూ సకాలంలో నిర్దేశించిన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఆందోళనకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని అవసరమైతే టెలి మానస్ హెల్ప్ లైన్ నెంబర్ 14416 ఫోన్ చేసి మానసిక వైద్యుల సలహాలు సూచనలు పొందాలని సూచించారు. ఈ ఉచిత సర్వీస్ 24 గంటలు పనిచేస్తుందని వినియోగించుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నెంబర్ 18004257620 కు ఫోన్ చేసి కూడా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలో 7981 విద్యార్థులకు గాను 7615 విద్యార్థులు హాజరైనారు 366 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయినట్లు అధికారులు తెలిపారు. జగిత్యాల పట్టణంలో ముగ్గురు విద్యార్థులు ఆర్టిసి బస్సు ఆలస్యంగా రావడంతో నిమిషం ఆలస్యంగా పరిక్ష కేంద్రాలకు రాగా, నిబంధల ప్రకారం



అనుమతించ లేమని అధికారులు తిప్పి పంపడంతో రోదిస్తూ వెనుదిరిగారు. తనిఖీలలో కలెక్టర్ తో పాటు జగిత్యాల డివిజన్ ఆర్డీవో మాధురి, ఇంటర్మీడియట్ పరీక్షల కన్వీనర్ బి. నారాయణ పాల్గొన్నారు.

# ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలి

- లేనట్లయితే వరస ఆందోళనలు
- మందకృష్ణ మాదిగ డిమాండ్

**సికింద్రాబాద్ మార్చి 15 (ప్రజామంటలు):** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అన్నారు. పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఈనెల 27, 28 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ ఆమోదంతో వర్గీకరణ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టారా...లేక రాష్ట్ర భాజపా ఆమోదంతో పెట్టారా అనేది బీజేపీ నాయకులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 3న రెండు తెలుగు రాష్ట్రాల్లోని బీజేపీ కార్యాలయాల ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేస్తామని, ఏప్రిల్ 4న హైదరాబాద్, విజయవాడ నగరాల రహదారులను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. తమ ఆందోళనల్లో జరిగే పరిణామాలకు భారతీయ జనతా పార్టీ నాయకులదే పూర్తి బాధ్యత అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ



నాయకులు వేల్పుల సూరి, వీఎస్ రాజు, మంథని సామ్యూల్, డప్పు మల్లికార్జున్, వై.యాదయ్య, కోయడ రమేశ్, నాధారం సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నడూ లేనంతగా మైనారిటీలపై దాడులు

- మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలకు అడ్డే లేదు
- పాదయాత్రలో మైనార్టీలతో లోకేశ్

**మదనపల్లె,మార్చి 15 (ప్రజామంటలు):** ఏపీలో గతంలో ఎన్నడూ లేనంతగా మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని టిడిపి యువనేత లోకేశ్ అన్నారు. చిన్నాన్నను చంపిన వ్యక్తి తరపున ప్రభుత్వ లాయర్‌లను పెడుతున్నారు గానీ ముస్లిం రిజర్వేషన్ కోసం మాత్రం జగన్ పోరాడడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని విధాలా ముస్లింలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. టీడీపీ నేత నారా లోకేశ్ ప్రారంభించిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తోంది. మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో 300 మందికిపైగా ముస్లిం మైనారిటీలు నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వాళ్లందరికీ లోకేశ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాదయాత్రలో గట్టు గ్రామానికి చెందిన పలువురు దళితులు లోకేశ్‌ను కలిసి తమ సమస్యలు విన్నవించారు. పాదయాత్ర కొనసాగినంత దూరం పెద్దసంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని లోకేశ్‌కు నీరాజనం పలికారు. బి.కొత్తకోటలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు, బాణాసంచా, డప్పులతో లోకేశ్‌కు ఘనస్వాగతం పలికారు. మాజీ జడ్జి రామకృష్ణ పాదయాత్రలో పాల్గొని లోకేశ్‌కు సంఘీభావం తెలిపారు. బి.కొత్తకోటలో పలువురు ప్రజలు రోడ్లపైకి వచ్చి లోకేశ్‌తో తమ సమస్యలు చెప్పుకున్నారు. మంత్రి పాపాల పెద్దిరెడ్డి కుటుంబం అక్రమాలకు అడ్డు లేకుండా పోయింది. కుప్పం, పలమనేరు నియోజకవర్గాలకు పరిశ్రమలు వస్తున్నాయి కానీ, తంబళ్లపల్లెకు రాలేదు. దీనికి కారణం పాపాల పెద్దిరెడ్డి కుటుంబమే. పరిశ్రమలు పెట్టాలంటే వాటా ఎంతిస్తారని అడుగుతుండడంతో పారిశ్రామికవేత్తలు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. పాపాల పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఓడించకపోతే నియోజకవర్గ ప్రజలు పేదరికంలోనే జీవించాల్సి ఉంటుంది. లారీలు, డైరీలు, జేసీబీలు, ట్రాక్టర్లు, క్వారీలు... ఏవి చూసినా



పెద్దిరెడ్డి కుటుంబానివే ఉన్నాయి. గత నాలుగేళ్లలో పెద్దిరెడ్డి కుటుంబం రూ.10 వేల కోట్లను దోచుకుంది. ఇది నిరూపించడానికి నేను సిద్ధంగా ఉన్నా. పెద్దిరెడ్డి పాపాలు, ముఖ్యమంత్రికి కనబడడం లేదు. రూ.1500 కోట్లతో తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని చంద్రబాబు అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఒక్కసారైనా జగన్ ఇక్కడికి వచ్చారా అని లోకేశ్ ప్రశ్నించారు.

# సమస్యలు ప్రస్తావిస్తే సస్పెండ్ చేశారు

**వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

**అమరావతి,మార్చి 15 (ప్రజామంటలు):** తన నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని కోరితే తనను సభ నుంచి సస్పెండ్ చేయడమేంటని వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. సస్పెండ్ చేసినట్లు స్పీకర్ ప్రకటించిన తర్వాత ఆయన పోడియం వద్ద ఆందోళనకు దిగారు. దౌర్జన్యంగా తనను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం



చేశారు. తాను చేసిన తప్పేంటో చెప్పాలంటూ నినాదాలు చేశారు. వైసీపీని ప్రజలు అధికారం నుంచి దూరం చేయడం ఖాయమని చెప్పారు. సభలో అధికార పక్షం తీరు బాధకారమని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నుండి 12 మంది టీడీపీ సభ్యులను స్పీకర్ తమ్మినేని సీతారం సస్పెండ్ చేశారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పయ్యావుల కేశవ్ , నిమ్మల రామానాయుడును ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. మిగతా వారిని ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. హౌస్ ను మిస్ లీడ్ చేసినందుకు సభా కార్యకలాపాలకు పదే పదే అడ్డుతగిలినందుకు సస్పెండ్ చేస్తున్నామని స్పీకర్ తెలిపారు. సస్పెండ్ అయిన వారిలో రామానాయుడు, బెందాళం అశోక్, అచ్చెన్నాయుడు, ఆదిరెడ్డి భవని, చినరాజప్ప, గణబాబు, పయ్యావుల కేశవ్, గ్గదె రామ్మెహన్, రామరాజు, ఏలూరి సంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, రవికుమార్‌లు ఉన్నారు.

## 20నుంచి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

**20న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**తిరుపతి, మార్చి 15 (ప్రజామంటలు):** తిరుపతి శ్రీ కోదండరామాలయంలో 20 నుంచి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలను అన్ని విభాగాల అధికారులు సమష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మార్చి 20న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు




ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రధానంగా మార్చి 22న ఉగాది ఆస్థానం, 24న గరుడ సేవ, 25న హనుమంత వాహనం జరుగుతాయన్నారు. మార్చి 31న శ్రీ సీతారాముల కల్యాణం, మార్చి 30 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు తెప్పోత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నామని వెల్లడించారు. ఆలయం వద్ద, వాహన సేవల్లో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల గురించి వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. మెరుగైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి, డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లోకనాథం, శాంతి, ఆలయ అర్చకులు ఆనంద కుమార దీక్షితులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర అభివృద్ధిపై బిజెపి డాంబికాలు

**బిజెపి పాలనలో దేశం ఖూనీ అవుతోంది**

**మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే విమర్శలు**

**ముంబై,మార్చి 15 (ప్రజామంటలు):** నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే మరోసారి విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అభివృద్ధి గురించి బీజేపీ నేతలు గొప్పలు చెప్పడంపై ఆయన మండిపడ్డారు. మహారాష్ట్రను తీర్చిదిద్దింది ప్రధాని మోదీ కాదని, ఛత్రపతి శివాజీ మహరాజ్ అని వ్యాఖ్యానించారు. బీజేపీ హయాంలో దేశంలో ప్రజాస్వామ్యం కూనీ అవుతున్నదని ఉద్ధవ్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సిన నాలుగు స్తంభాల్లో ఇప్పటికే మూడు స్తంభాలు కూలిపోయాయని.. కేవలం న్యాయవ్యవస్థ, సుప్రీంకోర్టు మీద మాత్రమే ఆశలు ఉన్నాయని చెప్పారు. ఇక మీడియా అయితే



తన చేతుల్లో కలానికి బదులుగా కమలం పువ్వును పట్టుకుందని ఎద్దేవా చేశారు. బీజేపీ రథయాత్ర చేపట్టినప్పుడు ఆ పార్టీకి కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని, అద్వానీ ఆ పార్టీ ప్రధాన నాయకుడని ఉద్ధవ్ థాకరే గతాన్ని గుర్తుచేశారు. అప్పుడు బీజేపీ రథయాత్రకు తాము మద్దతు నిలిచామన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చినప్పుడు మాత్రం బీజేపీ లౌకికత్వం పేరుతో అద్వానీని విమర్శించిన జయలలిత, ఇతర పార్టీల మద్దతు తీసుకుందని విమర్శించారు. ఆవిధంగా లౌకిక శక్తులతో కలిసి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాని అయ్యారని ఉద్ధవ్ నొక్కి చెప్పారు. అలాంటప్పుడు హిందూయిజాన్ని ఎవరు వదిలేసి నట్లని.. బీజేపీయా, శివసేననా..? అని ప్రశ్నించారు.

# పవన్ రేంజ్ ఎక్కువే

### రోజుకు రెండుకోట్లు ప్రకటనపై సర్వత్రా చర్చ



పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆయన తెరపై కనిపిస్తే చాలు అభిమానులు ఊగిపోతారు. పవన్ సినిమా రిలీజవుతుందంటే ఆయన ఫ్యాన్స్ చేసే హంగామా అంతా ఇంతా కాదు. థియేటర్‌ల దగ్గర భారీ కటౌట్‌లతో ఒక పండగ వాతావరణాన్ని క్రియేట్ చేస్తారు. ఇక ఆయన క్రేజ్‌కు తగ్గట్టే నిర్మాతలు పవన్‌కు ఎంత రెమ్యునరేషన్ అయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు. తాజాగా పవన్ తన రెమ్యునరేషన్‌పై చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. జనసేన పదవ వార్షికోత్సవ సభలో తన పారితోషికం గురించి కీలకవ్యాఖ్యలు చేశాడు. డబ్బులకు ఆశపడే వ్యక్తిని కాదని, తనకు డబ్బులు అవసరం లేదని, అవసరం అయితే డబ్బులు ఇస్తానని పవన్ ఆ సభలో వెల్లడించాడు. ఈ రోజు ధైర్యంగా చెబుతున్నాను. ఇప్పుడు చేస్తున్న సినిమాకు 22 రోజులు కాల్షీట్లు ఇచ్చాను. ఆ సినిమాకు నేను తీసుకునే డబ్బు రోజుకు రెండు కోట్లు. ఇరవై రోజులు పని చేస్తే దాదాపు 45 కోట్లు తీసుకుంటాను. ప్రతి సినిమాకు అంత డబ్బు ఇస్తారని నేను చెప్పను. కానీ, నా యావరేజ్ స్థాయి అది. అది మీరు ఇచ్చిన స్థాయి. మీరు గుండెల్లో పెట్టుకున్న స్థాయి. నాకు డబ్బులు అవసరం ఏముంది? నేను సంపాదించుకోలేని డబ్బులా? అని పవన్ జనసేన సభలో చెప్పుకొచ్చాడు.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ వినోదయ సిత్తం రీమేక్ చేస్తున్నాడు. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా గతకొన్ని రోజులుగా ఈ సినిమాకు పవన్ తీసుకుంటున్న రెమ్యునరేషన్ గురించి సోషల్ మీడియాలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అయితే తాజాగా పవన్ తన పారితోషికం గురించి స్వయంగా చెప్పడంతో ఇండస్ట్రీలో హాట్‌టాపిక్ అయింది. పీపుల్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు త్రివిక్రమ్ సంభాషణలు అందిస్తున్నాడు.

# టైమ్ దొరికితే వెకేషన్





## మహేశ్, బన్నీల ఆటవిడుపు

షూటింగ్ జరుగుతున్నంత సేపు ఎంతో సీరియస్‌గా తమ పని తాము చేసుకుని పోయే సూపర్ స్టార్ మహేష్ ఏమాత్రం చిన్న గ్యాప్ దొరికినా కుటుంబంతో వెకేషన్ ని ప్లాన్ చేస్తుంటారు. ఫ్యామిలీ లైఫ్ కి కావాల్సినంత స్పేస్ ఇవ్వడం కిడ్స్ తో సాధ్యమైనంత ఎక్కువ సమయం గడపడం మహేష్ కి అలవాటు. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సైతం కుటుంబానికి ఇచ్చే ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఏమాత్రం తీరిక సమయం చిక్కినా ఫ్యామిలీతో కలిసి విదేశీ వెకేషన్లు ప్లాన్ చేస్తుంటాడు. ఇటీవల పుష్ప2 చిత్రీకరణలో బిజీగా ఉన్న అల్లు అర్జున్ హైదరాబాద్ షెడ్యూల్ ను ముగించి వెంటనే కుటుంబంతో చిన్నపాటి వెకేషన్ ప్లాన్ చేసాడు. వేసవి తాపం పెరగడానికి ముందు అతడు రిలాక్స్ మోడ్ లోకి వెళ్లాడు. బన్ని తన సతీమణి స్నేహారెడ్డి పిల్లలు అయాన్ - అర్హలతో షార్ట్ ట్రిప్ కి వెళ్లాడు. ప్రస్తుతం రాజస్థాన్- బర్వారా లో వెకేషన్ ని ఆస్వాదిస్తున్నాడు. బర్వారాలోని సిక్స్ సెన్సెస్ ఫోర్ట్ ముందు ఫ్యామిలీతో దిగిన ఫోటోను ఇన్ స్టాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. బన్నీ ఇన్ స్టాగ్రామ్ లో ఈ ఫోటోతో ఒక క్యాప్షన్ ని ఇచ్చాడు. ఇక్కడ చాలా అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాధించేందుకు కావాల్సిన సమయం ఉంది. కుటుంబంతో ఒక చిన్న స్వీట్ బ్రేక్' అని వ్యాఖ్యను జోడించాడు. అల్లు అర్జున్ ఈ నెలాఖరులో పుష్ప 2 చిత్రీకరణను పునఃప్రారంభించనున్నారు. పుష్ప చిత్రం పాన్ ఇండియా కేటగిరీలో బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో ఇప్పుడు అత్యంత భారీ కాన్వాసుతో భారీ బడ్జెట్ తో పుష్ప2 ని సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. తెలుగు-తమిళం-హిందీ సహా అన్ని దక్షిణాది భాషల్లోను జపనీ భాషలోను ఈ సినిమా విడుదల కానుంది. పుష్ప 1 ని రష్యాలోకి అనువదించి రిలీజ్ చేసారు. సీక్వెల్ ని కూడా అక్కడ రిలీజ్ చేసేందుకు ఆస్కారం లేకపోలేదు. ప్రపంచవ్యాప్తంగా ఇండియన్ డయాస్పోరాలోని అన్ని లొకేషన్లలో ఈ సినిమా అత్యంత భారీగా విడుదల కానుంది.

# గతంలో తీసిన సినిమాలన్నీ దెబ్బే




### దసరా మూవీపైనే చెరుకూరి ఆశలు

నేచురల్ స్టార్ నాని హీరోగా దసరా మూవీ మార్చి 30న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న సంగతి తెలిసిందే. ఏకంగా 60 కోట్ల భారీ బ్జడెట్ తో ఈ మూవీని సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఎస్ఎల్వీసీ సినిమాస్ బ్యానర్ లో ఈ మూవీ తెరకెక్కింది. పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవుతున్న ఈ సినిమా భారీ అంచనాలు క్రియేట్ చేసింది. నాని కెరియర్ లో కచ్చితంగా బ్లాక్ బస్టర్ చిత్రంగా ఇది ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే థీయాట్రికల్ బిజినెస్ ద్వారానే నిర్మాతకి టేబుల్ ప్రాఫిట్ వచ్చిందనే మాట వినిపిస్తుంది.నిర్మాత ట్రాక్ రికార్డ్ చూసుకుంటే ఇప్పటి వరకు కెరియర్ లో ప్రొడ్యూసర్‌గా టాలీవుడ్‌లో ఒక్క సక్సెస్ ని కూడా అందుకోలేదు అని చెప్పాలి. ఇప్పటి వరకు తన బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఏకంగా ఐదు సినిమాలు నిర్మించారు. లయన్ సినిమాతో ప్రొడ్యూసర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన ఈ నిర్మాత మొదటి చిత్రానికే భారీ బడ్జెట్ ఖర్చు పెట్టారు. అయితే ఈ మూవీ బాలయ్య కెరియర్ లో డిజాస్టర్ గా నిలిచింది.ఇంటరెస్టింగ్ కాన్సెప్ట్ తోనే తెరకెక్కిన బాలయ్య అభిమానులకి కూడా ఈ మూవీ కనెక్ట్ కాలేదు. తరువాత హను రాఘవపూడి దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా పడిపడి లేచే మనసు అనే సినిమా చేశారు. ఈ మూవీ కూడా డిజాస్టర్ అయ్యింది. దీనికోసం కూడా 30 కోట్ల వరకు నిర్మాత ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. మరల శర్వానంద్ తోనే ఆడాళ్ళు మీకు జోహార్లు అనే సినిమా చేశారు. ఈ మూవీ శర్వా కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. ఇక వేణు ఊడుగుల దర్శకత్వంలో విరాటపర్వం అనే మూవీ కూడా సుధాకర్ చెరుకూరి నిర్మించారు. అయితే థియేటర్స్ లోకి వచ్చిన తర్వాత సినిమా ప్రేక్షకుల అంచనాలని అందుకోలేక పోయింది. అలాగే రవితేజ హీరోగా రామారావు ఆన్ డ్యూటీ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకి గత ఏడాది తీసుకొచ్చారు. అయితే ఈ మూవీ కూడా రవితేజ కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. ఇన్ని ప్లాప్ ల తర్వాత ఇప్పుడు దసరా సినిమాతో మరోసారి పాన్ ఇండియా లెవల్ లో తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. నిర్మాతగా ఆయనకి ఈ మూవీ ఏ మేరకు సక్సెస్ ఇస్తుంది అనేది చూడాలి.

# ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం పవన్ కాల్షీట్లు

### త్వరగా పూర్తి చేసే పనిలో దర్శకుడు శంకర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇక ఈ సినిమా కోసం 40 రోజుల కాల్ షీట్స్ ని పవన్ కళ్యాణ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ ని హరీష్ శంకర్ స్టార్ట్ చేశారు. ఓ వైపు వినోదాయ సీతమ్ మూవీ షూటింగ్ చేస్తూనే మరో వైపు ఉస్తాద్ ని ఫినిష్ చేసే ప్రయత్నంలో పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ తమిళంలో విజయ్ హీరోగా వచ్చిన తెరికి రీమేక్ అనే సంగతి తెలిసిందే. అయితే రీమేక్ కథగా తెరకెక్కుతున్న కూడా ఈ మూవీలో హరీష్ శంకర్ తనదైన శైలిలో చాలా కీలక మార్పులు చేశారని తెలుస్తుంది. గతంలో హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ తో దబాంగ్ సినిమాని గబ్బర్ సింగ్ గా రీమేక్ చేశారు. అయితే దబాంగ్ మూవీ కంటే గబ్బర్ సింగ్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. పవన్ కళ్యాణ్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా ఈ మూవీ నిలిచింది. అలాగే జిగార్తాండ మూవీని గద్దలకొండ గణెళిష్ గా రీమేక్ చేశారు. మొదటి మూవీ కంటే గద్ధలకొండ గణెళిష్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో హరీష్ శంకర్ కి రీమేక్ విషయంలో పెర్ఫెక్ట్ స్టైల్ ఉంటుంది అనే టాక్ ఉంది. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ విషయంలో కూడా పవన్ కళ్యాణ్ అలాంటి మార్పులు చేస్తున్నట్లు తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకొని ఉస్తాద్ భగత్ సింగ్ క్యారెక్టర్ ని హరీష్ డిజైన్ చేసినట్లు బోగట్టా. అందులో భాగంగా తెరి మూవీలో విజయ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తే ఉస్తాద్ లో పవన్ కళ్యాణ్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో కాలేజీ లెక్చరర్ గా కనిపిస్తాడని టాక్. అలాగే ఆ సినిమాలో కూతురు పాత్రని తెలుగులో కొడుకుగా మార్చినట్లు సమాచారం. ఈ నేపధ్యంలో పవన్ కళ్యాణ్ కొడుకు పాత్ర కోసం ప్రస్తుతం హరీష్ శంకర్ ఆడిషన్స్ కూడా చేస్తున్నట్లు బోగట్టా.

# మహేశ్,త్రివిక్రమ్ కాంబో

### ఉగాదినాడు టైటిల్ ప్రకటించే ఛాన్స్

టాలీవుడ్ లో ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ ప్రాజెక్ట్స్ తో భారీ సినిమాలు తెరకెక్కుతూ ఉన్న సంగతి తెలిసిందే. ఇక ఆయా సినిమాల నుంచి అప్డేట్స్ కోసం స్టార్ హీరోల అభిమానులు కూడా ఎదురు చూస్తున్నారు. పెద్ద హీరోల చిత్రాలు అంటే కచ్చితంగా ప్రతి ఫెస్టివల్ కి ఏదో ఒక అప్డేట్ ఉండాలని ఫ్యాన్స్ కోరుకుంటూ ఉంటారు. అలాగే ఈ ఉగాదికి టాలీవుడ్ సినీ ప్రేమికులు కొత్త సినిమాల అప్డేట్స్ కోసం చూస్తున్నారు. అందులో ముఖ్యంగా సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమా అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ టైటిల్ ని ఆ రోజు ఎనౌన్స్ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ మార్చి 22న కీలక అప్డేట్ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అలాగే అనిల్ రావిపూడి దర్శకత్వంలో బాలయ్య హీరోగా నటిస్తున్న సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. బాలకృష్ణ 108వ చిత్రంగా ఈ మూవీ ఉండబోతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి కూడా ఏదో ఒక అప్డేట్ రావాలని నందమూరి అభిమానులు ఆశిస్తున్నారు. దీంతో పాటు వచ్చే నెలలో అక్కినేని యువ హీరో అఖిల్ ఏజెంట్ మూవీ రిలీజ్ కాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి ఇప్పటి ఒక సాంగ్ టీజర్ వచ్చాయి. దీనిపై ఉగాదికి కచ్చితంగా అప్డేట్ ఉండే అవకాశం ఉందనే మాట వినిపిస్తుంది. దీంతో పాటు శాకుంతలం సినిమా మార్చి 14న రిలీజ్ కాబోతున్న సందర్భంగా ఆ మూవీ నుంచి ఉగాది అప్డేట్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. అలాగే ప్రభాస్ ఆదిపురుష్ సలార్ రామ్ చరణ్ ఆర్.సీ



15 సినిమాలకి సంబందించిన అప్డేట్స్ ని కూడా ఆడియన్స్ కోరుకుంటున్నారు. మరి దర్శక నిర్మాతలు ఉగాది సందర్భంగా ఏ సినిమాలకి సంబందించిన అప్డేట్స్ ని సినీ అభిమానుల కోసం అందిస్తారు అనేది చూడాలి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com